ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శుక్రవారం 10, జనవరి 2025 16 పేజీలు



# అబ్బురపరిచిన స్వామివారి తెప్పోత్సవం

**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో జరుగుతున్న వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ అధ్యయ నోత్సవాలలో శ్రీసీతారామచంద్రస్వామి వారు దశావతారాలను రోజుకోక అవతార రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. అయితే గురువారం స్వామి వారిని దేవస్థానంలో ప్రత్యేక పూజా కార్యక్రమా లు నిర్వహించి సన్నిధానం నుంచి సాయంత్రం సంధ్యా సమయంలో మేళతాళాలతో ఊరేగింపుగా వేదపండితుల మంత్రోచ్ఛరణల నడుమ బయలుదేరి గౌతమీ నది తీరానికి చేరుకుని గోదావరిలో దేవస్థాన అధికారులతో అత్యంత వైభవోపేతంగా అలంకరించిన హంసవాహనంపై జలవిహారం చేశారు. ఈ విధంగా మొదలైన జలవిహారం 5 పర్యాయాలు నదిలో విహరిస్తుండగా వేదపండితులు మంత్రోచ్ఛరణలు, మరోవైపు దేవస్థానం సిబ్బంది కాల్చే బాణాసంచా రంగురంగుల వెలుతురులతో గౌతమీ నది తీరం ఆధ్యాత్మికతతో పులకరించింది. ఇంతటి సీతారామచంద్రస్వామి వారి దంపతుల తెప్పోత్సవ కార్యక్రమాన్ని వేలాది మంది భక్తులు కన్నులారా చూసి తన్మయత్వంతో పులకరించారు. దీంతో గోదావరి నదీ తీరం జనసంద్రంగా మారింది.

నేడు వైకుంఠ ఉత్తరద్వార దర్శనం

ఆద్యంతం ఆధ్యాత్మికతతో నిండిన గౌతమీ తీరం

- చూపరులను కనువిందు చేసిన బాణాసంచా
- స్వామి వారి జలవిహారం చూసి తరించిన భక్తజనం
- వేలాదిగా పాల్గొన్న భక్తులు
- నేడు వైకుంఠ ఉత్తరద్వార దర్శనం
- వైకుంఠం నుంచి భూలోకానికి రానున్న ముక్కోటి దేవతలు
- వైకుంఠ ద్వారం ద్వారా స్వామి వారిని దర్శించుకోనున్న వేలాదిమంది భక్తులు



8వ పేజీలో...

# నిషేధిత భూములకు.. నిలువెత్తు కిరీటాలు

- సత్తుపల్లి సబ్‌రిజిస్ట్రార్ వద్ద కట్టుతప్పిన అక్రమాలు
- డోర్ నెంబర్ల ఆధారంగా అడ్డగోలు రిజిస్ట్రేషన్లు
- వినియోగదారుల నుంచి పెద్దఎత్తున వసూళ్ళు
- పేట్రేగిపోతున్న బ్రోకర్లు
- ఉండమంటే ఉంటాం లేకుంటే పోతాం
- మితిమీరిన ఆఫీసర్ నిర్వేదం
- సుప్రీంకోర్టు ఆదేశాలు బుట్టదాఖలు
- ఈ లావాదేవీలు చట్టవిరుద్ధమన్న డివిజ

**సత్తుపల్లి-ప్రభాతవార్త**

సత్తుపల్లి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో నిబంధనలకు నిప్పెట్టేస్తున్నారు. డోర్ నెంబర్ల ఆధారంగా గృహాల అమ్మకాలను ఎట్టిపరిస్థితుల్లోనూ ప్రోత్సహించరాదని ఇదివరకే స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఉన్నత విభాగం రాష్ట్రంలోని అందరికీ సర్క్యులర్లు పంపినా.,విచ్చలవిడిగా పేట్రేగిపోతున్నట్లు తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. అనేకమంది దళారీలు పుట్టుకొచ్చి ప్రజల నుంచి వేలాది రూపాయల వసూళ్ళు పిండేసి నిలువునా ముంచుతున్నారు. ఇందులో ఎంతమేర సబ్‌రిజిస్ట్రార్ జేబుకి చేరుతున్నదో చెప్పడం కష్టంకానీ.,రూల్స్ ని ఆయన తగలేస్తున్నందుకు మరి అనుమానించాల్సిందే కదా.

ఈ కార్యాలయ పరిధిలోని అనేక మండలాల్లో నిషేధిత ప్రభుత్వ



2వ పేజీలో...



16వ పేజీలో...

## నైపుణ్యత గల ఉపాధ్యాయులను తయారు చేయాలి

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



## ఏసీబీకి చిక్కిన ప్రిన్సిపల్

ఉపాధ్యాయురాలు వద్ద లంచం డిమాండ్
ముస్లిం మైనార్టీ గురుకులంలో ఘటన

16వ పేజీలో...

## ఛత్తీస్‌గఢ్‌లో ఎదురుకాల్పులు

ముగ్గురు మావోయిస్టులు మృతి

**చర్ల : జనవరి 9, ప్రభాతవార్త**

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ సుక్మా జిల్లాల సరిహద్దు అటవి ప్రాంతంలో భద్రతా బలగాలకు మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎదురు కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతిచెందారు.



2వ పేజీలో...

# నిషేధిత భూములకు నిలువెత్తు కిరీటాలు

(మొదటి పేజీ తరువాయి..)

భూముల్లో నిర్మించిన ఇళ్ళను డోర్‌నెంబర్లు అడ్డుపెట్టుకుని దర్జాగా రిజిస్ట్రేషన్లు చేసిపారేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఒక స్థిరాస్తి ఒకరినుంచి మరొకరికి రిజిస్టర్డ్ డాక్యుమెంట్ ద్వారా బదిలీ కావాల్సిన సందర్భంలో.,ప్రాపర్టీ ట్రాన్స్‌ఫర్ ఏక్ట్-1882 సెక్షన్ 54 ప్రకారం అమ్ముతున్నవారి "సేల్‌డీడ్" అనివార్యమని జస్టిస్ నాగరత్న నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం తాజా తీర్పులో పునరుద్ఘాటించింది. దీన్ని "మదర్ డాక్యుమెంట్ లేదా టైటిల్" గా పరిగణించాలని, ఇవేమీ లేకుండా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో తప్పుడు రిజిస్ట్రేషన్లు చేయరాదని కరాఖండిగా తేల్చి చెప్పారు. ఇలాంటి తీర్పులు ఇదివరకు ఎన్నో సందర్భాల్లో వెలువడ్డాయి. ఒక్క సుప్రీం కోర్టే కాదు దేశంలోని అనేక హైకోర్టులు సయితం పలుసార్లు ఈ విషయాన్ని ధృవీకరించాయి. "దీన్ని వెల్‌సెటిల్డ్ లా" అని వ్యవహరిస్తారు. అమ్మేవాడికి హక్కు లేనప్పుడు కొనేవాడికి హక్కు దక్కదు. అందువల్ల ఈ క్రయవిక్రయం ద్వారా బయటికొచ్చే ఏ డాక్యుమెంట్ అయినా అది "వైడ్" గా మిగిలిపోతుంది. పైగా ఇప్పుడు సత్తుపల్లి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో సాగుతున్న ఈ డోర్‌నెంబర్ల దందా సర్కార్ భూముల్ని ఇంచక్కా రిజిస్టర్ చేసిపారేస్తున్నది. ఆ నిషేధిత భూముల్లో పేదలు ఇళ్ళు కట్టుకుంటారు. దాన్ని ఎవ్వరూ తప్పుపట్టరు. వాళ్ళ అనేక అవసరాలకోసం తమ పిల్లలకో లేదా ఇతర ఏదేని రక్త సంబంధీకులకో గిఫ్ట్‌డీడ్‌గా రిజిస్ట్రేషన్ చేసుకోవడం కూడా చాలా అవసరం. ఇలాంటి సందర్భాల్లో ప్రతీదాన్నీ చట్టంతో ముడిపెట్టడమూ కుదరదు. బడుగులు బతకడానికి చిన్నచిన్న సర్దుబాట్లు చేయాల్సిందే. కానీ ఇక్కడ జరుగుతున్నది అదికాదు. చచ్చో పుచ్చో ఏదో ఓ "లింకు డాక్యుమెంట్" పుడితే దాన్నుంచి కొన్ని ప్రైవేటు బ్యాంకులు వ్యాపారాలు మొదలెడుతున్నట్లు తెలుస్తున్నది. నిజానికి జాతీయ బ్యాంకులకు డాక్యుమెంట్లన్నీ కరెక్ట్‌గా ఉంటేనే గృహ రుణాలిస్తాయనేది అందరికీ తెలిసిందే. కానీ ఇక్కడ అలాకాదు. ప్రైవేటు బ్యాంకులకు పేదలకు మధ్య దళారీలు బయలుదేరి, సబ్‌రిజిస్ట్రార్ వద్ద రిజిస్ట్రేషన్ మొదలు, బ్యాంకు రుణం దాకా పైరవీ చేస్తున్నారట. దీంతో అసలు పేద చేతికి చేరేది చాలా స్వల్పమని, బ్రోకర్లు మేసేది అధికమని, చివరికి పేద లబ్దిదారులు రుణగ్రస్థులౌతున్నారనే బాధ చాలామందిలో వ్యక్తమవుతున్నది. అందుకనే ఇలాంటివాటిని అనుమతించరాదని స్టాంప్స్ అండ్‌రిజిస్ట్రేషన్ శాఖ చెప్పినా విచ్చలవిడి కట్టుతప్పుతున్నది. వేలాది రూపాయలు చేతులు మారుతున్నట్లు ఆరోపణలున్నాయి.

**గ్రామ కంఠాలది మరో సమస్య**

దశాబ్దాల కాలంగా పల్లె పట్టణాల్లోని గ్రామ కంఠం భూముల్లో పేదలు ఇళ్ళు కట్టుకుని నివసిస్తున్నారు. వాళ్ళు అనేక అవసరాల నిమిత్తం ఈ ఆస్తులను అమ్ముకోవాలంటే కుదరడం లేదు. ఈ సమస్య చాలా ఏళ్ళుగా ఉండటం మూలంగా న్యాయస్థానాలు ఇలాంటి కేసులపై స్పష్టమైన తీర్పులిచ్చాయి. ఆయా భూముల్లో నివాసమేర్పరుచుకున్న వారికి సర్వ రికార్డు హక్కులిమ్మని చెప్పడంతో ప్రభుత్వాలు కూడా సానుకూలంగా స్పందించాయి. ఇలా గ్రామ కంఠం భూముల్లోని ఇళ్ళకున్న డోర్ నెంబర్ల ఆధారంగా రిజిస్ట్రేషన్లు చేసేందుకు అనుమతులున్నాయి. కాకపోతే ఇక్కడొచ్చే చిక్కేంటంటే.,ఆయా పంచాయతీ కార్యదర్శులు ఈ ఇళ్ళు గ్రామ కంఠంలోనే నిర్మించారని ధృవీకరణ ఇవ్వాలి. అది ఉంటేనే తప్ప సబ్‌రిజిస్ట్రార్లు రిజిస్ట్రేషన్ చేయకూడదు. మరి కార్యదర్శులు సర్టిఫికెట్లు ఇవ్వడానికి అసలు వాళ్లవద్ద "ఫలానా భూములు గ్రామ కంఠమని" అసలు రికార్డులెక్కడున్నాయి కనుక. కాబట్టి "గ్రామకంఠం భూముల్లోని ఇళ్ళు రిజిస్ట్రేషన్ చేస్తున్నామని" సబ్‌రిజిస్ట్రార్లు చెప్పుకోడానికి కూడా అవకాశమే లేదు.

**మీరుండమంటే ఉంటాం లేకుంటే పోతాం**

అసలు సత్తుపల్లి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ఈమధ్యన డోర్‌నెంబర్ల ఆధారంగా ఎన్ని ఇళ్ళు రిజిస్టర్ చేశారో తెలుసుకునేందుకు ప్రయత్నిస్తే ఓ అధికారి విచిత్ర వ్యాఖ్య చేయడం ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది. "మీరు ఉండమంటే ఉంటాం లేకుండా పోతాం..ఉప్పల్ వాళ్ళు పిలుస్తున్నారు" ఇదీ ఆ సార్ కామెంట్. మేం మిమ్మల్ని అడుగుతున్నదేంటి, మీరు చెబుతున్నదేంటి.

**అక్రమ నిర్మాణాలకు అనుమతిచ్చిన వారిని తన్నాలి**

ఇవిలా ఉంటే మరో అధికారి చేస్తున్న వ్యాఖ్యలు మరీ విచిత్రంగా ఉన్నాయి. వాటిని వ్యాఖ్యలు అనకూడదు. తీవ్రవాద ధోరణిగా నిర్ధారించాలి. ఆయన ఏమంటారంటే.,"అసలు ప్రభుత్వ భూముల్లో ఇళ్ళు నిర్మించుకుంటున్నప్పుడు కళ్ళు మూసుకుని ఆపై వాటికి డోర్‌నెంబర్లు కూడా ఇచ్చిన ఆయా గ్రామ పంచాయతీలను తన్నాలి". పనిలో పనిగా ఆయన రెవెన్యూనీ వదలలేదు. ఇన్ని ప్రభుత్వాంగాల చేతగానితనం కారణంగా నిషేధిత ప్రభుత్వ భూముల్లో ఇళ్ళ నిర్మాణం జరిగితే, వాళ్ళందరినీ వదిలేసి వాటిని రిజిస్ట్రేషన్ చేసిన సబ్‌రిజిస్ట్రార్ ని పట్టుకోవడం పట్ల ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. నిజమే కావచ్చు వాళ్ళేదో తిన్నారని మీరుకూడా అదే అంటారా సార్. అందుకే నిషేధిత భూముల్లోని నిర్మాణాలకు నిలువెత్తు కిరీటాలు పెట్టి వీటికేదో చట్టబద్ధత తెచ్చేశామని భ్రమపడుతున్నట్లున్నారు మీరు.

**ఇలా రిజిస్ట్రేషన్లు చేయకూడదు : డిఐజి సుభాషిణి**

దీనిపై స్టాంప్స్‌అండ్ రిజిస్ట్రేషన్స్‌వరంగల్ డిఐజి సుభాషిణి వద్ద ప్రభాతవార్త ప్రస్తావించగా, ఆమె తన స్పందన తెలిపారు. డోర్‌నెంబర్ల ఆధారంగా నిషేధిత ప్రభుత్వ భూముల్లో నిర్మించిన ఇళ్ళడోర్ నెంబర్ల ఆధారంగా రిజిస్ట్రేషన్లు చేయకూడదన్నారు. గ్రామ కంఠాలకు సంబంధించి ఆయా పంచాయతీ కార్యదర్శులు సర్టిఫికెట్లు ఇవ్వవలసి ఉంటుందని స్పష్టంచేశారు. తాను ఈవిషయంలో డిఆర్ చేత విచారణ జరిపిస్తానని అన్నారు.

# సిపీఎం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

నడిగూడెం, జనవరి 9, ప్రభాతవార్త

జనవరి 25 నుండి 28 వరకు సంగారెడ్డి పట్టణం లో సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలు ఆవిష్కరించి సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్య నారాయణ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉద్యమాల దిక్సూచి పోరాటాల సారథి కష్టజీవుల గొంతుక సిపిఎం పార్టీ ఒకటే అని ఆయన మాట్లాడారు రాష్ట్రంలో ఎక్కడైనా ప్రజల సమస్యల్లో కొట్టుమిట్టాడుతున్న ప్రజల పక్షాన నికరంగా నిలబడి పోరు కెరటం భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు మాత్రమే అని ఆయన అన్నారు. అంతేకాదు కష్టజీవుల పార్టీ సిపిఎం తెలంగాణ నాలుగో రాష్ట్ర మహాసభలు 2025 జనవరి 2528 తేదీలలో సంగారెడ్డి పట్టణంలో జరగనున్నాయి. కాబట్టి తెలంగాణ ఏర్పాటు శతాబ్ద కాలం గడిచిన ప్రజల సమస్యలు మాత్రం తీరడం లేదు అని ఆయన అన్నారు. అంతేకాదు కొలువులు రాక నిరుద్యోగ యువత ఎదురుచూపులు చూస్తోంది. కూలీలు అసంఘటితారంగా కార్మికుల బతుకులు దయనియంగా ఉన్నాయని అంతేకాదు కౌలు రైతులను గుర్తించడానికి ప్రభుత్వం సిద్ధపడలేదు వృత్తిదారుల సమస్యలు ఊబిలో కూరుకుపోయినారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలతో అనేక వాగ్దానాలు నమ్మి ప్రజల్లో కాంగ్రెస్సు గెలిపిస్తే ప్రభుత్వం మారింది తప్ప ప్రజల సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పేద ప్రజలు తలదాచుకోవడానికి జానెడు జాగలేక అల్లాడిపోతుంటే ఇండ్ల స్థలాల కోసం పోరాటం చేసింది సిపిఎం పార్టీని నేటికీ అనేక జిల్లాల్లో పోరాడుతున్నది సిపిఎం పార్టీని ఆయన అన్నారు. భూ పోరాటం నడిపింది ప్రభుత్వ భూములను పేదలకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని తీసింది నిరాసితులకు అండగా



నిలిచింది కేవలము సిపిఎం పార్టీని అని ఇది గర్వించదగ్గ విషయమని ఆయన అన్నారు. సాగుదారు హక్కు పత్రాల సాధన పోరాటంలో అగ్రభాగా నిలిచింది ఆదివాసుల అటవీ హక్కులకై పోరాటం చేసింది. కార్మికుల హక్కుల రక్షణ కోసం దానికి ఇచ్చిన హామీలు అమలు కోసం. అందరికీ ఉచిత ఆరోగ్యాన్ని అందించే ప్రజా ఆరోగ్య వ్యవస్థ బలోపేతం కోసం వ్యవసాయ కూలీల అసంఘటితరంగా కార్మికుల కనీస వేతన చట్టాలు అమలు కోసం ప్రజలను సమీకరించి ఉద్యమాల సారథిగా సిపిఎం పార్టీ నిలిచిందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమం లో మండల కమిటీ సభ్యులు మాజీ వైస్ ఎంపీపీ కోరుట్ల శ్రీనివాస్, బొడ్డు వెంకటనారాయణ, శాఖా కార్యదర్శులు ముసుకు వీరస్వామి, బొడ్డు సత్యనారాయణ, కాసాని రాంబాబు, బొడ్డు లచ్చయ్య, కాసాని చిట్టెలు, కాసాని సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఛత్తీస్‌గఢ్‌లో ఎదురుకాల్పులు

(మొదటి పేజీ తరువాయి..)

మావోయిస్టులే లక్ష్యంగా కూబింగ్ చేపట్టిన భద్రతా బలగాలకు మావోలు తారసపడటంతో ఇరువురి మధ్య కాల్పులు చోటుచేసుకున్నాయి.అడపదడపా కొన్ని గంటలపాటు కాల్పులు జరిగాయి.కాల్పుల అనంతరం ఆ ప్రాంతాన్ని గాలించిన బలగాలకు ముగ్గురి మృతదేహాలు లభ్యంఅయ్యాయి.ఈ ఎదురుకాల్పుల్లో డిఆర్‌జి కోబ్రా బెటాలియన్ ఎస్‌టిఎఫ్ మరియు సిఆర్‌పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు. ఎదురుకాల్పుల ఘటనపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

# గ్రామాల మౌలిక వసతుల రూపకల్పనకు ప్రాధాన్యాత

**కోట్ల రూపాయలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి**

**అనంతగిరి జనవరి 09 ప్రభాత వార్త:** నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులను చేపడతామని అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ నినాదమని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు.మండల పరిధిలోని పలు గ్రామాల్లో 5కోట్ల విలువతో నూతనంగా నిర్మించను న్న గ్రామపంచాయతీ భవనాలు,అంగన్వాడి భవనాలు,సిసి,బీటీ రోడ్లకు గురువారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి మాట్లాడారు గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు తగిన ప్రాధాన్యతనిస్తామని, అందుకు తగిన విధంగా నిధులను వెచ్చిస్తామన్నారు.గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం పురోభివృద్ధిని సా ధిస్తుందని అన్నారు.ప్రభుత్వం అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తుందని,ప్రతీ గ్రామాన్ని అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుతామన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్ర జాప్రభుత్వమని ప్రజల అభీష్టం మేరకు అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తామని పేర్కొన్నారు.గ్రామాల్లోని సమస్యలను పరిష్కరిస్తూ అభివృద్ధి పనులను చేపడుతూ అర్హులందరికీ పథకాలు అందిస్తామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు బుర్ర పుల్లారెడ్డి, కొండపల్లి వాసు,గునుకుల గోపాల్ రెడ్డి,మందూరు వెంకటేశ్వర్లు,కొనతం ఉమా శ్రీనివాస్ రెడ్డి,దేగ కొండయ్య,ఈదుల కృష్ణయ్య,పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించిన వేనేపల్లి

**యువత కత్తం శ్రీకాంత్ రెడ్డిని ఆదర్శంగా తీసుకోవాలి**

**కోదాడ, జనవరి 9, ప్రభాతవార్త:** క్రీడాకారులను ప్రోత్సహిస్తూ యువతలో క్రీడాస్ఫూర్తిని నింపేందుకు కత్తం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీలను నిర్వహించడం అభినందనీయమని కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు, పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీ నారాయణ రెడ్డి,గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు,మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల లు అన్నారు. గురువారం పట్టణంలోని కటకమ్మ గూడెం బైపాస్ రోడ్డులోనీ మైదానంలో కత్తం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న కత్తం ప్రీమియర్ లీగ్ 3 పోటీలను డీఎస్పీ శ్రీధర్ రెడ్డి, ట్రస్ట్ అధ్యక్షులు కత్తం శ్రీకాంత్ రెడ్డి ల తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి మాట్లాడారు. గత మూడు సంవత్సరాలుగా శ్రీకాంత్ రెడ్డి తన సొంత ఖర్చులతో కోదాడ నియోజకవర్గంలో క్రీడా రంగాన్ని ప్రోత్సహిస్తు న్నందుకు గాను వారిని ప్రత్యేకంగా అభినందించారు. యువత విద్యతోపాటు క్రీడ రంగాల్లో రాణించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని తెలిపారు. నేటి



యువత కత్తం శ్రీకాంత్ రెడ్డిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కత్తం కిరణ్ కుమార్ రెడ్డి, ముడియాల సత్యానారాయణ రెడ్డి, వేనేపల్లి నరేష్ రావు, ముడియాల బాబి,మాజీ సర్పంచ్ లు పారా సీతయ్య, ఎర్నేని బాబు, పైడిమర్రి సత్తిబాబు, నాయకులు ఉమా శ్రీనివాసరెడ్డి, బాల్ రెడ్డి,ఒరుగంటి శ్రీనివాస్ రెడ్డి, దేగ శ్రీధర్, ముత్తవరపు రామారావు, ఈదుల కృష్ణయ్య, పట్టాభి రెడ్డి, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కోరం కనకయ్యను కలిసిన కామేపల్లి కాంగ్రెస్ నాయకులు



*కామేపల్లి, జనవరి 9 ప్రభాతవార్త:*
ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యను కామేపల్లి మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇల్లందు క్యాంపు కార్యాలయంలో కలిసి పూలబోకే అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు ఎమ్మెల్యేకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, కామేపల్లి సొసైటీ ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, మాజీ ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ అజ్మీర రాందాస్ నాయక్, గుగులోత్ రాందాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



*కామేపల్లి, జనవరి 9 ప్రభాతవార్త:*
కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు జక్కంపూడి వెంకటేశ్వర్లు సతీమణి జక్కంపూడి చంద్రమ్మ చిత్రపటానికి మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, రాజకీయ పక్షాల శ్రేణులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. చంద్రమ్మ ఇటీవల అకాలమృతి చెందడంతో గురువారం నిర్వహించిన ఆమె దశదినకర్మలో పాల్గొని నివాళులర్పించి చంద్రమ్మ మృతి తీరనిలోటని పేర్కొన్నారు. అనంతరం జక్కంపూడి వెంకటేశ్వర్లను పరామర్శించి మనోధైర్యం కల్పించి అధైర్య పడొద్దని, అండగా ఉంటామని అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్ బాబు, మాజీ ఎంపీటీసీలు నల్లమోతు లక్ష్మయ్య, రామ్‌రెడ్డి జగన్నాథ్‌రెడ్డి, కామేపల్లి సొసైటీ ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అంబడిపూడి వెంకటేశ్వర్లు, బానోత్ నర్సింహానాయక్, నాగండ్ల జగ్గయ్య, అంబటిపూడి శ్రీను, భద్రయ్య, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దొడ్ల వేణు, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు అనురాధ, సక్కుభాయి, మాగం వెంకటశ్వర్లు, శీలం పుల్లయ్య, పాటిబండ్ల ప్రసాద్, భూక్యా నాగేంద్రబాబు నాయక్, దుండిగల శబరీనాథ్, జన్నారపు లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా గాయత్రీ మహాయజ్ఞం

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 09 :*



మణుగూరు మండలం జయశంకర్‌నగర్‌లో గల శ్రీశ్రీఅనంత సద్గురు ఆత్మభోదనామృత గాయత్రీ జ్ఞానపీఠం 25వ వార్షికోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురుపూజోత్సవములు, గాయత్రీమహాయజ్ఞ కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గాయత్రీజ్ఞాన పీఠాధిపతులు అక్కినేపల్లి దయానిధి వసంతాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

## కామేపల్లి 108 వాహనం ను తనిఖీ చేసిన జిల్లా ఇన్‌చార్జీ



*కామేపల్లి, జనవరి 9 ప్రభాతవార్త:*
కామేపల్లి 108 వాహనాన్ని జిల్లా ఇన్‌చార్జీ (ఈఎంఈ) దుర్గాప్రసాద్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగుల పనితీరును, పరికరాల పనితీరును తనిఖీ చేసి సంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రజలకు 108 సిబ్బంది అందుబాటులో ఉండి అత్యున్నత సేవలందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ బొల్లు లింగమూర్తి, పైలెట్ రాయల రామారావు తదితరులు పాల్గొన్నారు.

## తాళ్ళగూడెంలో విరిగిపోయిన కరెంట్ స్తంభాలు తొలగింపు...

*కామేపల్లి, జనవరి 9 ప్రభాతవార్త:*



కామేపల్లి మండలం తాళ్ళగూడెం గ్రామంలో విరిగిపోయిన కరెంట్ స్తంభాలను తొలగించి వాటి స్దానంలో కొత్త స్తంభాలను లింగాల ట్రాన్స్‌కో
ఏఈ ఎన్.శ్రీనివాసులు, సిబ్బంది గురువారం ఏర్పాటు చేశారు. గ్రామంలో విరిగిపోయిన స్తంభాలను తొలగించి నూతన కరెంట్ స్తంభాలను ఏర్పాటు చేయాలని మాజీ ఎంపీటీసీ
నల్లమోతు లక్ష్మయ్య, మాజీ పంచాయితీ పాలకవర్గ సభ్యుడు నల్లమోతు వెంకటనర్సయ్య ఏఈ శ్రీనివాస్‌లు దృష్టికి తీసుకువెళ్ళగా స్పందించి వారు కొత్త స్తంభాలు ఏర్పాటు చేశారు. గ్రామంలో ప్రమాదభరితంగా ఉన్న స్తంభాలను తొలగించి వాటి స్దానంలో నూతన స్తంభాలు ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించినందుకు ఏఈ శ్రీనివాసులకు నల్లమోతు సోదరులు కృతజ్ఞతలు తెలిపారు.

## కామేపల్లి ఏపీఎం కట్ట సురేంద్రబాబు బదిలీ

*కామేపల్లి, జనవరి 9 ప్రభాతవార్త:*



కామేపల్లి ఏపీఎం కట్ట సురేంద్రబాబు బోనకల్లుకు గురువారం బదిలీ అయ్యారు. ఇక్కడ సుమారు ఏడున్నర సంవత్సరాల పాటు బాధ్యతాయు
తంగా సమర్ధవంతంగా విధులు నిర్వహించి వృత్తికే వన్నె తెచ్చి ఆదర్శంగా నిలిచారు. సాధారణ బదిలీలో భాగంగా సురేంద్రబాబు బోనకల్లుకు బదిలీ అయ్యారు. ఆయన స్దానంలో వైరా ఏపీఎం కందుకూరి శ్యామ్‌కుమార్ నియమితులైయ్యారు. దీంతో ఇక్కడ ఆయన ఏపీఎంగా బాధ్యతలను చేపట్టారు.

## నేడు పండితాపురంలో మహిళలకు పరీక్షలు

*కామేపల్లి, జనవరి 9 ప్రభాతవార్త:*



కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో శుక్రవారం మహిళలకు రొమ్ము పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని డాక్టర్ నెల్లూరి చందన గురువారం తెలిపారు. 25-65ఏళ్ళ లోపు స్త్రీలకు ఉచితంగా రొమ్ము పరీక్షలను యువరాజ్ సింగ్ ఎన్జీవో ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. మహిళలు పాల్గొని పరీక్షలు చేయించుకోవాలని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె కోరారు. అదే విధంగా షెడ్యూల్ ప్రకారం మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో దశలవారీగా మహిళలకు రొమ్ము పరీక్షలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## నా సర్వీస్‌లో ఇలాంటి ఎమ్మెల్యేను చూడలేదు - ఎంపిడిఓ చంద్రమౌళి



*తల్లాడ, జనవరి 09, ప్రభాతవార్త*
నా సర్వీస్‌లో సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ లాంటి ఎమ్మెల్యేను చూడలేదని, వచ్చే నెలలో పదవీ విరమణ చేయనున్న ఎంపిడిఓ మిట్టకోల చంద్రమౌళి వ్యాఖ్యానించారు. తాను పంచాయితీ రాజ్ శాఖలో సుదీర్ఘంగా ఎంపిడిఓగా చేస్తున్నానని, మండలంలో ఏమైనా సమస్యలుంటే ఆమెను ఫోన్‌లో సంప్రదించగా స్పందిస్తున్న తీరును గొల్లగూడెంలో జరిగిన కార్యక్రమంలో ఎంపిడిఓ వెల్లడించగా ప్రజలు హర్షధ్వానాలు చేశారు. అంతేగాక మూడు రోజుల క్రితం సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను మండలంలో 27 గ్రామపంచాయితీలలో లబ్దిదారుల ఇళ్ళకు వెళ్ళి వారిని పలకరించి చెక్కులు పంపిణీ చేసిన విధానం అమోఘం అని కొనియాడారు. మండలంలో నాయకులు కూడా సహకరించడం వలన కోట్ల రూపాయల సీసీ రోడ్ల పనులు జరుగుతున్నాయని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి దయానంద్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని మండలాలతో పోలిస్తే తల్లాడ మండలంలో పనులు పరుగెడుతున్నాయని, ఎంపిడిఓ ఇటీవల నిర్వహించిన వన మహోత్సవంలో మొక్కలు నాటించగా మొన్న చూసినప్పుడు మొక్కలు ఏపుగా పెరుగుతున్నాయని, మిగతా ఎంపిడిఓలు కూడా తల్లాడ ఎంపిడిఓలా సహకరించాలని కోరారు.

## అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు



*తల్లాడ, జనవరి 09, ప్రభాతవార్త*



తల్లాడ మండలంలో అభివృద్ధి పనులకు గురువారం సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. గురువారం గొల్లగూడెంలో సీసీ రోడ్లు, తల్లాడలో సీసీ రోడ్ల నిర్మాణం, గ్రామ పంచాయితీలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు, రింగ్ రోడ్ సెంటర్‌లో నిర్మించిన ఫౌంటెన్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. రింగ్ రోడ్‌లో మొక్కను కూడా నాటారు. ఈ కార్యక్రమంలో నాయకులతోపాటు తుమ్మలపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండల బిజేపి అధ్యక్షుడిగా చల్లా నాగులు ఎంపిక

*తల్లాడ, జనవరి 09, ప్రభాతవార్త*



తల్లాడ మండల బిజేపి అధ్యక్షుడిగా చల్లా నాగులును జిల్లా అధిష్ఠానం ఎంపిక చేశారు. ఆయన సతీమణి మొన్నటి వరకు ఎంపిటిసిగా ఉండగా అసెంబ్లి ఎన్నికల సమయంలో బీఆర్‌ఎస్ నుండి బీజేపిలో చేరగా అనతికాలంలోనే బిజేపి అధ్యక్షుడిగా నాగులు ఎంపికయ్యారు.




# భద్రాద్రిలో ప్లాస్టిక్ ఫ్రీ ఛాలెంజ్ ప్రారంభం

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



ముక్కోటి సందర్భంగా జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం వారి సహకారంతో ఏర్పాటు చేసిన ప్లాస్టిక్ నిషేధం చాలెంజ్ అనే సెల్ఫీ పాయింట్ ని దేవస్థానం ప్రాంగణంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్లాస్టిక్ నిషేధానికి దేవస్థానం కూడా సహకరిస్తుందని ఇప్పుడున్న కాలానికి అనుగుణంగా వినూత్న పద్ధతిలో ప్లాస్టిక్ నిషేధం పై అవగాహన ఆకట్టుకుందని తెలిపారు. దేవస్థానం గోశాల వద్ద ఏర్పాటు చేసిన ఈ సెల్ఫీస్టాండ్ ని పలువురు భక్తులు, ప్రజలు అధికారులు సెల్ఫీలు తీసుకుని ఆసక్తి కనబరిచారు. ఈ సందర్భంగా జెడి ఫౌండేషన్ కన్వీనర్ మురళీమోహన్ ఈవో, అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఫౌండేషన్ కో ఆర్డినేటర్ హన్సి, కడాలి నాగరాజు, యూసఫ్ మియా, అంబికా సురేష్ పాల్గొన్నారు.

# శిశువుకు శస్త్ర చికిత్స కోసం వసుధ చేయూత

*చర్ల, జనవరి09, ప్రభాతవార్త :*



చర్ల లోని ఎం గాయత్రికి చెందిన ఒక నెల శిశువుకు శస్త్ర చికిత్స కోసం వసుధ ఫౌండేషన్ చేయూతనంది ంచింది. ఆ శిశువుకు అత్యవసరంగా శస్త్ర చికిత్స చేయాల్సి ఉండగా వసుధ ఫౌండేషన్ ను ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ఇందుకు వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట రామరాజు సానుకూలంగా స్పందించి రూ. 15000 చెక్ రూపంలో అందించాలని వసుధ ఫౌండేషన్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ వేగేశ్న శ్రీనివాస్ రాజును కోరారు. ఈ క్రమంలో శిశువు తండ్రి దుర్గారావుకు ఇందుకు సంబంధించిన చెక్కును చర్ల సీఐ రాజువర్మ చేతుల మీదుగా గురువారం అందజేశారు. ఈ సందర్భంగా సిఐ రాజు వర్మ మాట్లాడుతూ ఏజెన్సీలో విద్యా వైద్య రంగాలకు వసుధ ఫౌండేషన్ అందిస్తున్న సేవలు అభినందనీయం అన్నారు. భవిష్యత్తులో సైతం ఈ సేవను మరింతగా కొనసాగాలని ఆకాంక్షించారు.

# ఈ నెల 12న శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*

ఈ నెల 12వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు శ్రీశ్రీ కళావేదిక భద్రాద్రికొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను పట్టణంలోని మార్కెట్‌యార్డ్‌లో నిర్వహిస్తున్నట్లు కమిటీ నిర్వాహకులు చిట్టె లలిత, ఎం.పద్మావతి, కనకదుర్గలు గురువారం పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. పోటీల్లో ప్రతిభ చూపిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు పాల్గొన్న వారికి ప్రోత్సహక బహుమతులు అందజేయనున్నట్లు తెలియజేశారు. వివరాలకు 7981673553, 8019634764,7036989893 నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

# ఆర్టీసీ డిపో 45వ వార్షికోత్సవ వేడుకలు

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

భద్రాచలం ఆర్టీసీ డిపో ఏర్పడి 44 సంవత్సరాలు పూర్తి చేసుకొని 45 వ సంవత్సరం లో అడుగుడిన సందర్భంగా గురువారం విశ్రాంత ఉద్యోగులు డిపో ముందు ఆర్టీసీ డీఎం తిరుపతి సమక్షంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచడం జరిగింది. ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగులు గత స్మృతులను గుర్తుచేసుకొన్నారు.ఈ సందర్భంగా 09.01.1981 న భద్రాచలం డిపో ని ప్రారంభించిన ఉద్యోగులైన వెంపటి. రాజు, బొర్రా వెంకట నరసింహారావు, బత్తుల విశాలాంధ్ర బాబు లను డిపో మేనేజర్ తిరుపతి శాలువాతో సత్కరించారు. డిపో సీఐ గౌతమీ,ఎం.ఎఫ్ శ్రీనివాస్,డీసీ అల్లం నాగేశ్వరావు, ఎస్.ఎం. వీర వెంకన్న, విశ్రాంత ఉద్యోగులు ఎంవీస్ నారాయణ, వై. వెంకటరావు,పీ వెంకటరావు, మాధవరావు, మరియు కంట్రోలర్స్, విశ్రాంత ఉద్యోగులు ఎక్కువ సంఖ్య లో పాల్గొన్నారు.

# నేత్రానందంగా పర్ణశాల రామయ్య తెప్పోత్సవం

**-పర్ణశాల వద్ద గోదావరిలో హంసవాహనంపై విహరించిన సీతారామచంద్రస్వామి**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

వైకుంఠ ఏకాదశి ఉత్సవాల్లో భాగంగా గురువారం సాయంత్రం జరిగిన శ్రీసీతారామచంద్రస్వామి వారి తెప్పోత్సవం నేత్రనందాన్ని కలిగించింది. ముక్కోటి ఏకాదశి అధ్యయనోత్సవాలలో భాగంగా దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో శ్రీసీతారామచంద్రస్వామి వారి తెప్పోత్సవం గురువారం సాయంత్రం జరిగింది. దేవాలయంలో స్వామి వారికి శాస్త్రయుక్తంగా పూజలు నిర్వహించి ఉత్సవమూర్తులను పల్లకీపై కూర్చోబెట్టి మేళతాళాలు, మంగళవాయిద్యాలు, కోలాటాలు, బాణసంచాల నడుమ సమీపంలో ఉన్న పవిత్రనది గోదావరి వద్దకు స్వామి వారిని పల్లకీపై తోడ్కొని వచ్చారు. అనంతరం నదీ తీరంలో సర్వాంగ సుందరంగా అలంకరించారు. హంస వాహనంపై ఉన్న సింహాసనంపై ఉత్సవమూర్తులను కూర్చోబెట్టి మంగళహారతులను ఇచ్చారు. గంగమ్మకు పూజలు నిర్వహించిన అనంతరం స్వామి వారిని గోదావరి నదిలో ఐదు పర్యాయాలు హంస వాహనంపై విహరింపజేశారు. దుమ్ముగూడెం తహసిల్దార్ దంపతులు దేవాలయ అధికారులకు నూతన పట్టు వస్త్రాలను సమర్పించారు. తెప్పోత్సవ కార్యక్రమాన్ని తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు పర్ణశాలకు వచ్చిన యాత్రికులు అధిక సంఖ్యలో పాల్గొని జైశ్రీరామ్ జైజైశ్రీరామ్ అనే నినాదాలతో స్వామి వారి హంసవిహారాన్ని తిలకించారు.



ముక్కోటి ఏకాదశి సందర్భంగా 9 రోజుల పాటు వివిధ రూపాల్లో దర్శనమిచ్చిన శ్రీరామ చంద్రస్వామి భక్తులను రంజింపజేశారు.

**-ముక్కోటి ఏకాదశి విశిష్టత :** సూర్యుడు ధను:రాశిలో ప్రవేశించినప్పుడు వచ్చే శుద్ధ ఏకాదశిని వైకుంఠ ఏకాదశి అని పిలుస్తారు. మోక్షదాయిని ఏకాదశి అని కూడా పురాణాలు చెపుతున్నాయి. శ్రీమన్నారాయణుడు ముక్కోటి ఏకాదశి సమయంలో ముక్కోటి దేవతలకు దర్శనమిచ్చే రోజుగా శ్రీమన్నారాయణుడుని ముక్కోటి ఏకాదశి రోజున ముక్కోటి దేవతలు కీర్తించుబడుట వలన ఈ వైకుంఠ ఏకాదశికి ఎంతో ప్రాధాన్యత సంతరించుకుందని పురాణ గాథలు చెపుతున్నాయి. వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వామి వారి ఉత్తరద్వార దర్శనం ముందు రోజు స్వామి వారి తెప్పోత్సావాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ సమయంలో గోదావరి నదిలో నిండుగా నీళ్ళు ఉండడం వలన కూడా స్వామి వారిని హంసవిహారం చేపించడం ఆనవాయితీగా వస్తుంది.

**-ఉత్తర ద్వార దర్శనానికి ఏర్పాట్లు :** ముక్కోటి ఏకాదశి సందర్భంగా శుక్రవారం తెల్లవారుజామున 5.15 నిమిషాలకు శ్రీసీతారామచంద్రస్వామి వారు ఉత్తరద్వారం ద్వారా భక్తులకు దర్శనమివ్వనున్నారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లను దేవాలయ అధికారులు, మండల అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. భక్తులందరూ ఉత్తర ద్వారం ద్వారా స్వామి వారిని దర్శించుకునేందుకు వీలుగా ఏర్పాట్లను చేశారు. పర్ణశాలలో శ్రీసీతారామచంద్రస్వామి వారి తెప్పోత్సవం,ఉత్తర ద్వార దర్శనం నిర్వహించేందుకు వీలుగా వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. పర్ణశాలను సర్వాంగ సుందరంగా పరిశుభ్రంగా తీర్చిదిద్దారు. గోదావరి నది వద్ద పుష్కరఘాట్‌ల వద్ద శవర్‌బాత్‌లను ఏర్పాటు చేశారు. తాత్కాలిక మరుగుదొడ్లు, తాత్కాలిక డ్రస్సింగ్ రూంలను, గోదావరి వద్ద పుణ్యస్నానాలు ఆచరించే ప్రదేశం వద్ద గజ ఈతగాళ్ళను సిద్ధ పరిచారు. ఎప్పటికప్పుడు శానిటేషన్, క్లోరినేషన్ పనులను నిర్వహించారు. భక్తుల సౌకర్యార్థం త్రాగునీరును ఏర్పాటు చేశారు. పర్ణశాల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో తాత్కాలిక వైద్యశిభిరాన్ని నిర్వహించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా దుమ్ముగూడెం సీఐ బీ.అశోక్ ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో రామకృష్ణ, దేవాలయ ఇంచార్జ్ అనిల్‌కుమార్, ఎస్సై వెంకటప్పయ్య, ఇరిగేషన్ డీఈ మధుసూదన్‌రావు, ఏఈ రాజ్‌సుహాస్, వైద్యాధికారులు స్వప్నికారెడ్డి, సుక్మాకర్‌రెడ్డి, పలువురు గ్రామపంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రామయ్య దర్శన భాగ్యం వీఐపీలకే పరిమితమా ..?

**-బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్**

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



ఏకాదశి సందర్భంగా భద్రాచలం లో రాముడి భక్తులకు స్థానికంగా ఉండే భక్తుల కంటే వివిఐపి లకు, వీఐపీలకే అధికార యంత్రాంగం ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుందని, సామాన్య భక్తులకు, స్థానికంగా భద్రాచలంలో నివాసం ఉండే భక్తులకు శ్రీ రాముడి దర్శనం భాగ్యం కల్పించే పరిస్థితి కనపడటంలేదని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో విమర్శించారు. అనేక ఏళ్లుగా భద్రాచలంలో అనేక ఉత్సవాలు జరిగాయని ఎటువంటి ఉత్సవాల్లో లేని అతి ఉత్సాహం అధికార యంత్రాంగంలో కనబడుతుందని, భద్రాచలం పట్టణంలో స్థానికంగా నివాసం ఉండే ప్రజలను కూడా గుడి వైపు వెళ్లే విధంగా వీలు లేకుండా అడుగడుగున బారి గేట్లు పెట్టి నిర్బంధానికి గురి చేస్తున్నారని, ప్రజా ప్రతినిధుల సిఫారసు లెటర్స్ ఇచ్చి ప్రజా ప్రతినిధులు వచ్చిన రాకపోయినా వారి పేర్లమీద వారిపాసులు తీసుకుని సామాన్య భక్తుల కంటే ముందుగా వారి అనుచర యంత్రాంగం పాసులు ఉపయోగించుకుంటుందని విమర్శించారు. స్థానికంగా ఉన్న రెవెన్యూ యంత్రాంగం కూడా ప్రజా ప్రతినిధుల సిఫార్సు లెటర్లు తీసుకొని అట్టి ప్రజా ప్రతినిధులు వస్తున్నారా లేదా తెలుసుకొని పాసులు మంజూరు చేయాలని అన్నారు. వీఐపీలు, వివిఐపీల వారికి అధికార యంత్రాంగ ఇస్తున్న ప్రోటో కాల్ వల్ల స్థానిక ప్రజలకు దర్శన భాగ్యం కలగటంలేదని దైవ దర్శనం ముందు అందరూ సమానమని సంకేతాన్ని అధికార యంత్రాంగం గుర్తించుకోవాలని అన్నారు.

# భక్తులు వద్ద ఆటో డ్రైవర్లు అధిక చార్జీలు వసూలు చేయొద్దు

**-ఎంవిఐ వెంకటపుల్లయ్య**

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

భద్రాచలంభద్రతా నియమాలు పాటిస్తే ప్రాణాలకు ముప్పు తప్పే అవకాశం ఉంటుందని తప్పకుండా అందరూ హెల్మెట్ ధరించి, భారీ వాహనాలు నడిపేటివారు సీటు బెల్టు ధరించి ప్రయాణాలు సాగించాలని, రోడ్డు భద్రతా నిబంధనలు సూచనలు పాటిస్తూ ప్రయాణాలు కొనసాగించాలని భద్రాచలం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దక్షిణ అయోధ్యగా పేరు పొందినటువంటి భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయానికి వచ్చే భక్తులకు గుడి అడ్రస్సు, పర్ణశాల వెళ్ళు వారికి, పాపికొండలు వెళ్ళు వారికి, భద్రాచలం పరిధిలోగల చార్జీల వివరాలు తెలియజేస్తూ, రేట్ల పట్టిక విడుదల చేయడం జరిగిందని, ఈ క్రమంలో అధిక ధరలు వసూలు చేయరాదని ఆటో డ్రైవర్లకు, టాటా మ్యాజిక్ డ్రైవర్లకు సూచనలు చేశారు. రవాణా శాఖ 36వ జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా యూనిట్ ఆఫీస్ భద్రాచలంలో లైసెన్సుల కోసం, వాహన రిజిస్ట్రేషన్ ల కోసం వచ్చినవారికి అందరూ విధిగా హెల్మెట్ ధరించాలని సీటు బెల్టు వినియోగించాలని భద్రత నిబంధనలు పాటించాలని, కారు ఓనర్లకు, టు వీలర్ యజమానులకు ఆటో డ్రైవర్లకు సూచనలు చేశారు.



## పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతి ప్రధానం చేసిన డైరెక్టర్



కొత్తగూడెం, జనవరి 9:( ప్రభాత వార్త)

పోటీల్లో పాల్గొని గెలుపొందిన మహిళకు బహుమతి ప్రధానం చేసిన డైరెక్టర్ ఈ ఎం.డి సత్యనారాయణ రావు కార్పొరేట్ మహిళా క్లబ్ సభ్యుల ప్రెసిడెంట్ శ్రీమతి హరిణి సత్యనారాయణ రావు మరియు వారి బృందం ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి బొమ్మల కొలువు కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా డైరెక్టర్ విచ్చేసి ముగ్గుల పోటీల్లో పాల్గొని గెలుపొందిన మహిళలకు బహుమతి ప్రధానం చేసి మాట్లాడుతూ: ద్వాదశ జ్యోతిర్లింగాలు, గోదాదేవి కళ్యాణం, నంద గోకులం, బృందావనం, ప్రభల తీర్థము, భోగి మంటలు, గంగిరెద్దులు అంశాలపై సభ్యులు ప్రదర్శనలు చాలా బాగున్నాయి అన్నారు .గోదాదేవి కల్యాణం నృత్య రూపకం కూడా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సునీత వెంకటేశ్వర రెడ్డి, కళ్యాణి శ్రీనివాస్ ఇతర ఏరియా సెక్రటరీలు మహిళా క్లబ్ సభ్యులు మరియు శ్రీ. ఎ.రవి కుమార్ గారు మరియు ఇతర కే సి ఓ ఎ క్లబ్ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## నిజాలను నిర్భయంగా రాయడం అభినందనీయం...

### వార్తాపత్రికను ప్రత్యేకంగా అభినందించిన ఈ ఈ వెంకటేశ్వరరావు



కొత్తగూడెం , జనవరి 9: ప్రభాతవార్త:

నిజాలను నిర్భయంగా రాయడంలో వార్తాపత్రిక ముందంజలో ఉందని జిల్లా ఈఈ వెంకటేశ్వరరావు అన్నారు. వార్త దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను వెంకటేశ్వరరావు చేతుల మీదగా సోమవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజాభిప్రాయాన్ని గ్రహించడంలో వార్తాపత్రిక చురుకైన పాత్ర పోషిస్తుందని అన్నారు. మెరుగైన సమాజం కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువచ్చే విధంగా తద్వారా పరిష్కారమయ్యే అవకాశం ఉంటుందని ఆ దిశగా వార్తాపత్రిక కృషి అభినందనీయమని అన్నారు. నిత్యం ప్రజల పక్షాన నిలబడుతున్న ఈ పత్రికకు శుభాకాంక్షలు తెలిపారు. మనుగడ హక్కుల పై అవగాహన పెంచి చైతన్య దీప్తిగా నిలుస్తోందని చెప్పారు. ఈ సందర్భంగా పత్రిక యాజమాన్యానికి విలేకరులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దీని ఐ. నాగేశ్వరరావు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శంకర్, ప్రతాప్ పాల్గొన్నారు.

## పారా లీగల్ వాలంటీర్లు తమ కర్తవ్యాన్ని బాధ్యతయుతంగా నిర్వర్తించాలి




కొత్తగూడెం లీగల్,జనవరి 9 (ప్రభాత వార్త)

పారాలీగల్ వాలంటీర్ల రెండు రోజుల శిక్షణ తరగతుల ముగింపు సమావేశంలో న్యాయమూర్తి జి.భానుమతి గురువారం ముఖ్యఅతిథిగ పాల్గొని మాట్లాడుతూ సమాజంలో పారా లీగల్ వాలంటీర్ల బాధ్యత కీలకమని, న్యాయాన్ని మరింత చేరువ చేయడం కోసం తమ వంతు కర్తవ్యాన్ని నిర్వహించాలని తెలిపారు. కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ఉన్న వృద్ధాశ్రయం మరియు మానసిక వికాస కేంద్రాలలో క్లినిక్ ను ఏర్పాటు చేసి పారా లీగల్ వాలింటర్లు అక్కడ సందర్శించి వారికి ఉన్న సమస్యలను తెలుసుకుంటూ సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం కోసం పాటుపడాలని అన్నారు. ఏదైనా న్యాయ సంబంధ అంశాలను ఉన్నట్లయితే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కొత్తగూడెం వారి దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి పేదవారికి న్యాయం అందలేదని బాధపడకూడదు అని సత్వర న్యాయం కోసం పారా లీగల్ వాలంటీర్స్ ప్రజలకు వారధిగా పని చేయాలని తెలిపారు. ఈ శిక్షణ తరగతులకు వివిధ చట్టాల పట్ల న్యాయ అవగాహన కల్పించిన న్యాయవాదులు చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి.పురుషోత్తం రావు, డిప్యూటీ కౌన్సిల్ పి నిరంజన్ రావు, న్యాయవాదులు జి. రామచంద్ర రెడ్డి, మరపాక రమేష్ షాజహాన్ పర్వీన్, జి.సునంద, మెండు రాజమల్లు, అసిస్టెంట్ డిఫెన్స్ కౌన్సిల్స్ జి.నాగ స్రవంతి, జ్యోతి విశ్వకర్మ, వర ప్రసాద్,పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## వాలీబాల్ పోటీలను ప్రారంభించిన చంద్రగిరి



లక్ష్మీదేవిపల్లి , జనవరి 9:(ప్రభాత వార్త )

మండలంలోని మైలారం గ్రామం నందు గురువారం వాలీబాల్ పోటీలను సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు స్నేహపూర్వక సంబంధాలను పెంపొందిస్తాయని, క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, శరీర ధృడత్వాన్ని పెంపొందిస్తాయని అన్నారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా తీసుకోవాలని అన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఇలాంటి పోటీలను నిర్వహించడం పట్ల నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు దీటి లక్ష్మీపతి, సొసైటీ డైరెక్టర్ కంటెం సత్యనారాయణ, మాజీ ఎంపిటిసి దారా శ్రీనివాస్, జలీల్ పాషా, కోడి లింగయ్య, మాజీ సర్పంచ్ లు కారం జనార్ధన్, జోగా రాజబాబు, బైకానీ కృష్ణ, పారిపర్తి రాజు, మారినేని మాధవరావు, నరేష్, లాలు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## మూడు కోట్ల రూపాయల ధాన్యం బోనస్ ను రైతుల ఖాతాలో జమ: మండే



కొత్తగూడెం,జనవరి 9 (ప్రభాత వార్త)

రైతుల ఖాతాల్లో మూడు కోట్ల రూపాయల ధాన్యం బాపతు బోనసును జమ చేయడం జరిగిందని సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు తెలిపారు. స్థానిక హౌసింగ్ బోర్డు లోగల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి.,కొత్తగూడెం(శితిదిలీ) కార్యలయంలో అధ్యక్షతన కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయటం జరిగినది. ఈ సందర్భంగా సొసైటి చైర్మన్ మాట్లడతూ, కొత్తగూడెం సొసైటి ద్వార నాలుగు మండలాలో 12 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వార 1120 మంది రైతుల వద్ద నుండి 60,000 క్వింటాళ్ల సన్నరకం ధాన్యం కొనుగోలు చేయటం జరిగినది, అట్టి ధాన్యం నకు సంబందించి ప్రభుత్వ మద్దతు ధర క్వింటాకు రూ 2320/ ల చోప్పున సుమారు 14 కొట్ల రూపాయలను రైతుల ఖాతలో జమచేయటం జరిగినది, అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా సన్నరకం ధాన్యం నకు ఇచ్చే బోనస్ క్వింటాకు రూ 500/ రూపాయల చోప్పున బోనస్ మొత్తం 3 కొట్ల రూపాయలను కూడా రైతుల ఖాతలో జమచేయటం జరినది అని, రైతులకు బోనస్ ఇస్తున్నందుకు గాను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి , ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రైతుల తరుపున మరియు సొసైటి తరుపున ధన్యవాదములు తెలియజేసారు, అలాగే ఇటివల ప్రభుత్వం విడుదల చేసిన రుణ మాఫీ నిధులు కూడా సంఘ రైతుల ఖాతలో జమచేయటం జరిగినది అట్టి రైతులకు రుణాలు కూడా ఇవ్వటం జరుగుతుందని తెలియజేసారు, మరియు కొత్తగూడెం సంఘం ను పునర్విభజన చేయుటకు గాను కార్యవర్గం సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానము చేసినారు అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సొసైటి ఉపాధ్యక్షులు కూచిపూడి జగన్నాధరావు, సొసైటి డైరెక్టర్లు గుగులోతు చందర్, శ్రీమతి తిట్ల విజయకూమారి, పోటువెంకటేశ్వర రావు, శ్రీమతి గుగులోతు విజయ, కంటెం సత్యనారాయణ సంఘ సెక్రటరి పండ్ల సారయ్య పాల్గోన్నారు.

## మహిళా టీచర్లకు ఆదర్శప్రాయురాలు ఫాతిమా షేక్



కొత్తగూడెం టౌన్,జనవరి 9: (ప్రభాతవార్త)

భారత దేశ తొలి ముస్లిం మహిళా టీచర్ గా, సంఘసంస్కర్తగా ఎనలేని సేవలు అందించిన ఫాతిమా షేక్ జీవితం నేటి టీచర్లకు ఆదర్శప్రాయం అని ఇండియన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఫెలోషిప్(శిబిని) తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ మహమ్మద్ ఖాసిం అన్నారు. భారతదేశ తొలి ముస్లిం మహిళా టీచర్ ఫాతిమా షేక్ జయంతి కార్యక్రమం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈరోజు కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని సఫాయిబస్తీ ప్రభుత్వ ఉర్దూ స్కూల్ హెచ్.ఎం. రుబినా సుల్తానా ను శిబిని ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. శిబిని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు లోగాని శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్,వివేకానంద యూత్ అధ్యక్షుడు లగడపాటి రమేష్, శిబిని ఉమెన్స్ గిల్డ్ ప్రతినిధి ఏం.జ్యోతిరాణి, విజయకుమార్, టీచర్ విజయ లత, విద్యార్థులు, తల్లి దండ్రులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రజాభిప్రాయాన్ని గ్రహించడంలో వార్త చురకైన పాత్ర

### క్యాలెండర్ ఆవిష్కరణలో చైర్ పర్సన్ కాపు సీత , టీబీజీకేఎస్ చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపు కృష్ణ

కొత్తగూడెం టౌన్ : ప్రభాతవార్త:



ప్రజా అభిప్రాయాన్ని గ్రహించడంలో వార్త పత్రిక చురుకైన పాత్ర పోషిస్తుందని చైర్పర్సన్ కాపు సీత, కాపు కృష్ణ అన్నారు. గురువారం వార్త దినపత్రిక 20 25 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెరుగైన సమాజం కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువచ్చే విధంగా పరిష్కారమయ్యే అవకాశం ఉంటుందని అ దిశగా వార్త పత్రిక కృషి అభినందనీయమని తెలిపారు. నిత్యం ప్రజల పక్షాన నిలబడుతూ పత్రిక యజమాన్యానికి, విలేకరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. వార్త పత్రిక ప్రజల కోసం ప్రగతి కోసం వార్త పనిచేస్తున్నంలో అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ చీఫ్ జనరల్ సెక్రెటరీ, నవనీత్, నాగరాజు, నవీన్, రాజు, ఆసిఫ్, వార్త జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శంకర్, టౌన్ రిపోర్టర్ ప్రతాప్ పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తల సిద్ధం కావాలి : విశ్వనాథం



*పాల్వంచ టౌన్, జనవరి 9, ప్రభాతవార్త:*

పేద ప్రజలు, కష్టజీవులు, కర్షకులు, కార్మికుల పార్టీ సిపిఐ అని, సుదీర్ఘ పోరాటాలు, త్యాగాలతో నిర్మితమైన ఎర్ర జెండా పార్టీకి ఎదురులేదని, మరో వందేళ్లైనా చెక్కు చెదరకుండా అజేయంగా నిలుస్తుందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం పునరుద్ఘాటించారు. గురువారం తో గూడెం గ్రామంలో సీపీఐ శాఖమహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఐది వందేళ్ల చరిత్ర అని మరో వందేళ్లైనా చెక్కు చెదరకుండా ప్రజాక్షేత్రంలో మనగలుగుతామన్నారు. నిరంతరం సమరశీల పోరాటాలు సాగిస్తున్న సిపిఐ ఒక ప్రాంతానికో, ఒక వర్గానికో పరిమితమైన పార్టీ కాదని స్పష్టం చేశారు. ప్రజలకు సేవలందించేందుకు పురుడుపోసుకున్న పార్టీకి ప్రతినిధులుగా పనిచేయడం అదృష్టంగా కార్యకర్తలు భావించాలన్నారు. పాల్వంచ మండలంలో సిపిఐకి ఎదురులేదని, ఇది ప్రజలకు అందించిన సేవల ఫలితమేనన్నారు. ప్రజా సమస్యల పరిస్కారంకోసం, పార్టీ పటిష్ఠతకోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని, స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు నియోజకవర్గని అన్ని విధాల అభివృద్ధి చేయటానికి కృషి చేస్తున్నారని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని, ప్రతి పంచాయతీలో సిపిఐకు ప్రాతినిధ్యం వచ్చే విధంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ఏఐటీయూసీ మండల కార్యదర్శి ఇట్టి వెంకట్రావు, నిమ్మల రాంబాబు, జరుపుల మోహన్ మాజీ సర్పంచ. బాదావత్ శాంతి. బాదావత్ శ్రీను. జర్పుల బాలకృష్ణ. జర్పల కిషన్. జర్పల హనుమంత్ కుమార్ గుగులోత్ సాయిరాం సుభాష్ చిట్టి లక్ష్మి మంగళ సురేష్ ఈదర నాంచార్రాజు నరేష్. తదితరులు పాల్గొన్నారు. అనంతరం తొగ్గూడెం సిపిఐ శాఖ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు

## రాజయ్యను పరామర్శించిన కూస

*నరుద్రంపూర్, జనవరి 9,(ప్రభాతవార్త):*



సీనియర్ మైనింగ్ సర్దార్ పివికె 5 ఇంక్లైన్, టీ బీ జీ కే ఎస్ వైస్ ప్రెసిడెంట్ కొత్తగూడెం ఏరియా గడప రాజయ్య తల్లి గడప కొమరమ్మ మృతికి కి సెంట్రల్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ కూసాన వీరభద్రం సంతాపం తెలిపారు. గురువారం జరిగిన ఆమె దశదిన కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఎక్సిక్యూటివ్ కమిటీ మెంబర్ రసూరి శంకర్, కార్పొరేటు వైస్ ప్రెసిడెంట్ తుమ్మ శ్రీనివాస్, ఇల్లందు వైస్ ప్రెసిడెంట్ జాఫర్ పాషా, సెంట్రల్ సంయుక్త కార్యదర్శి వాసికర్ల కిరణ్ కుమార్ , పీవీకే 5 ఇంక్లైన్ పిట్ కార్యదర్శి నేమిల వెంకటేశ్వర్లు, సివిల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ కార్పొరేట్ పిట్ కార్యదర్శి సూర్య నారాయణ , పీవీకే 5 ఇంక్లైన్ హెడ్ ఓవర్ మెన్ నాగార్జున, సెంట్రల్ వర్క్ షాప్ టెండల్ నాగరాజు వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు.

## ఘనంగా మిట్టపల్లి సురేందర్ జన్మదిన వేడుకలు

*చిట్యాల, జనవరి 9 ప్రభాతవార్త ;*

నంది అవార్డు గ్రహీత, వర్ధమాన సినీ గేయ రచయిత మిట్టపల్లి సురేందర్ జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. మిట్టపల్లి మిత్రమండలి వ్యవస్థాపక అధ్యక్షుడు పుల్ల సతీష్ కుమార్ ఆధ్వర్యంలో హైస్కూల్లో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ గైడ్స్ , విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులను పంపిణీ చేశారు. సురేందర్ మరిన్ని అవార్డు అందుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీరామ్ రఘుపతి, పువ్వాటి రాణి వెంకటేశ్వర్లు, గోల్కొండ బుచ్చన్న, జన్నె యుగేందర్, పుల్యాల నరేష్, పాల్గొన్నారు.

## భార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



*కొత్తగూడెం లీగల్ :: జనవరి 9( ప్రభాతవార్త)*

బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ఉత్సాహంగా జరిగాయి. గురువారం జిల్లా కోర్టు భవన ప్రాంగణంలో ముగ్గుల పోటీలు లో మహిళా న్యాయవాదులు, న్యాయ శాఖ మహిళా సిబ్బంది ఎంతో ఉత్సాహంగా పోటీలలో పాల్గొన్న అందమైన రంగవల్లులను తీర్చిదిద్దారు. సంక్రాంతి కోలహాలాన్ని వారం రోజుల ముందే ప్రతిబింబించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోర్టులో ముగ్గుల పోటీల



విజేతలను ప్రకటించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ జిల్లా లీగల్ సర్వీసెస్ ఆథారిటీ సెక్రటరీ గొల్లపూడి భానుమతి, న్యాయమూర్తులు బత్తుల రామారావు, ఏ. సుచరిత, కే సాయి శ్రీ, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు తోట మల్లేశ్వరరావు, దూదిపాల రవికుమార్, ఎస్ ప్రవీణ్ కుమార్, అత్తలూరి మనోరమ, జీకే అన్నపూర్ణ, ఎస్. భానుప్రియ, మీనా కుమారి, న్యాయశాఖ అధ్యక్షుడు రామిశెట్టి రమేష్, లగడపాటి సురేష్, డి రవి, ప్రమీల, యాద రమణ సీనియర్, జూనియర్ న్యాయవాదులు,, కోర్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం

*పాల్వంచ టౌన్, జనవరి 9,( ప్రభాతవార్త)*



తెలంగాణా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని, రైతుల సంక్షేమానికి కట్టుబడి వున్న ప్రభుత్వం అని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, దీదిలీళీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. తల్లాడ మండలం పరిధిలోని గంగదేవిపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన కార్యాలయం భవనం, గోదాము ప్రారంభోత్సవ సందర్భంగా గురువారం రాష్ట్ర వ్యవసాయ శాఖా, సహకార శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు ప్రారంభించగా, సత్తుపల్లి శాసనసభ్యులు శ్రీమతి మట్టా రాగమయి, దీదిదితీ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు తోపాటు రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, దీదిలీళీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ రైతుల బాగోగుల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక పథకాలు చేపట్టారన్నారు. ఒకే దఫా 2 లక్షల రూపాయల రుణమాఫీ, క్వింటాలుకు 500 రూపాయల బోనస్, త్వరలో ఎకరానికి 12 వేల రూపాయల రైతు భరోసా వంటి రైతు శ్రేయస్సు కార్యక్రమాలు చేపట్టారన్నారు. రైతులకు ఇన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్న ప్రభుత్వానికి రైతులు సంపూర్ణ మద్దతు తెలపాలని కొత్వాల కోరారు. ఈ కార్యక్రమాల్లో సొసైటీ అధ్యక్షులు వీరభద్రరావు, ఖమ్మం దీదివీ బి గంగాధర్, దీదిదితీ దినివీ , దీదిలీళీ బిజినెస్ మేనేజర్ రీ సందీప్, రైతు సంఘం నాయకులు నల్లమల్ల వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చండ్రుగొండ**

## ప్రభుత్వానికి, ప్రజలకు వారిది,.. వార్త పత్రిక

### నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్కరించి నపంచాయతీ రాజ్ ఈ ఈ శ్రీనివాసరావు



*కొత్తగూడెం, జనవరి 9 , (ప్రభాతవార్త)*

ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారిదల ఉంటూ నిరంతరం ప్రజా సమస్యలపై మంచి మంచి కథనాలు ప్రచురిస్తూ వార్త దినపత్రిక అందరీ మన్న నాలు అందుకుంటుందని పంచాయతీ రాజ్ ఈ ఈ శ్రీనివాసరావు అన్నారు. గురువారం తన ఛాంబర్ లో వార్తాపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. పత్రిక యజమాన్యానికి, విలేకరులకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వార్త పత్రికలో వస్తున్న కథనాలు బాగున్నాయని అభినందించారు. ఈ కార్యక్రమంలో వార్త జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శంకర్, ప్రతాప్ పాల్గొన్నారు.

## ఎకో పార్క్ ను వీక్షకులు సందర్శించవచ్చు కొత్తగూడెం ఏరియా జిఎం



*రుద్రంపూర్, జనవరి 9 (ప్రభాతవార్త):*




జీకే ఓసిలోని ఎకో పార్క్ ను సందర్శకులు వీక్షించులాగున తీర్చిదిద్దడం జరిగిందని కొత్తగూడెం ఏరియా జియం షాలేంరాజు అన్నారు. ఎకో పార్కు నందు చిన్నారులు ఆడుకొనుటకు జారుడు బల్ల, ఉయ్యాల, ఊగుడు బల్ల వంటి ఆట వస్తువులను అమర్చడం జరిగిందని అలాగే వీక్షకులు వీక్షించుటకు బటర్ఫ్లై పార్క్, బయోడైవర్సిటీ పార్క్, హనీ బీ కీపింగ్, బుద్ధవనం, తాళ్లవనం, బర్డ్ వాచింగ్ టవర్, వీక్షకులు సేద తీరడానికి గుడిసె మరియు ఇతర వస్తువులను అమర్చడం జరిగిందని తెలియజేశారు. అలాగే ఎకో పార్క్ సందర్శించుటకు వచ్చు వీక్షకులు ఈ క్రింద తెలిపిన నియమాలు పాటించవలెను

## అటవీ మాంసం పట్టివేత

*మహముత్తారం, జనవరి 9, ప్రభాతవార్త*

అటవీ మాంసంను అటవీశాఖ అధికారులు పట్టుకున్న సంఘటన మండలంలో గురువారం చోటుచేసుకుంది. మండలంలోని పెగడపల్లి రేంజ్ పరిధిలోని అటవీ ప్రాంతంలో అటవీ జంతువుల కోసం వేటగాళ్లు ఉచ్చుళ్లు అమర్చుగా పెగడపల్లి డిప్యూటీ రేంజ్ అధికారి హుస్సేన్ తమ సిబ్బందితో పక్కా సమాచారం మేరకు దాడి నిర్వహించగా అటవీ జంతువు మాంసం వేటకు పాల్పడిన కొర్ర సత్యంను అదుపులోకి తీసుకొని పశు వైద్యశాలలో పంచనామా నిర్వహించినట్లు తెలిపారు. దీంతో సత్యంను అరెస్ట్ చేసినట్లు డిప్యూటీ రేంజ్ అధికారి హుస్సేన్ తెలిపారు.

# విదేశాలకు పంపుతానంటూ లక్షల రూపాయల వసూలు

## మోసపోయామంటూ బాధితుల ఫిర్యాదు

ఎర్రుపాలెం: విదేశాలకు పంపిస్తామని చెప్పి లక్షల రూపాయల వసూలు చేసి తమను మోసం చేశాడంటూ మండలంలోని బుచ్చిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన లక్కిరెడ్డి పుల్లారెడ్డి పై ఇరువురు బాధితులు స్థానిక పోలీస్ స్టేషన్లో గురువారం ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుదారుల వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, గంపలగూడెం మండలం, చింతలనర్వ గ్రామానికి చెందిన యనమద్ది రవితేజ అనే వ్యక్తి తనకు పరిచయమైన పుల్లారెడ్డి తనను మాల్టా దేశం తీసుకువెళ్లి ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలకడంతో 2023 ఏప్రిల్ నుండి పలుదపాలుగా 4 లక్షల 85 వేల రూపాయలు ఆన్లైన్ ట్రాన్సాక్షన్ ద్వారా పంపానని కానీ



అప్పటినుండి ఇప్పటివరకు అతను తనతో వాట్సప్ కాల్ లో మాత్రమే మాట్లాడుతూ మభ్యపెడుతూ వచ్చాడని అన్నాడు. అదేవిధంగా గంపలగూడెం మండలం సత్యాల పాడు గ్రామానికి చెందిన వంగల శ్రీనివాసరావు కూడా తనకు పరిచయమైన పుల్లారెడ్డి తనను మాల్టా దేశం తీసుకువెళ్లి జాబు ఇప్పిస్తానని నమ్మకంగా చెప్పడంతో మూడు లక్షల 75 వేల రూపాయలు ఆన్లైన్ ట్రాన్సాక్షన్ ద్వారా తనకు పంపించానని తనను సెప్టెంబర్ 2023లో విసిట్ వీసా మీద అల్బీనియా వరకు పంపించాడని అక్కడకు వెళ్లిన తర్వాత అతను చేసిన మోసం తెలుసుకొని కొన్ని రోజుల్లోనే ఇండియాకు తిరిగి వచ్చానని వచ్చిన వెంటనే మళ్లీ పుల్లారెడ్డి నీకెందుకు నేను ఎట్టి పరిస్థితుల్లో నిన్ను మాల్టా పంపిస్తాను అని చెప్పడంతో నమ్ముతూ వచ్చానని మూడు రోజుల క్రితం పుల్లారెడ్డి తన సొంత గ్రామం బుచ్చిరెడ్డిపాలెం వచ్చాడని తెలుసుకొని బాధితులం వెళ్లి నిలదీయడంతో మూడు రోజుల్లో మీ అమోంటు మీకు ఇచ్చేస్తానని చెప్పడంతో గురువారం వారి ఇంటికి వెళ్ళగా అక్కడ అతను లేకపోగా మీరు నాకు డబ్బులు ఇచ్చినట్లు ఎటువంటి ఆధారాలు లేవు మీకు చేతనైంది చేసుకోండి అని కుటుంబ సభ్యులతో అన్నట్లు వారు చెప్పడంతో న్యాయం కోసం ఎర్రుపాలెం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు.

# బడి విధులకు డుమ్మా కొడుతున్న పంతుళ్లు

## రిజిష్టర్ లో సంతకాలు పెట్టి,యధేచ్చగా విధులకు డుమ్మా విద్యార్థుల భవిష్యత్ పట్టించుకోని కాంప్లెక్స్ హెడ్ మాస్టర్‌లు,

కూసుమంచి, జనవరి 09 ( ప్రభాతవార్త ) : క్రమశిక్షణకి మారు పేరుగా ఉండాల్సిన ఉపాధ్యాయులు దారి తప్పుతున్నారు. విధులకు హాజరు అవుతున్నట్లుగా పాఠశాల రిజిష్టర్ లో సంతకాలు పెడుతూ యధేచ్ఛగా విధులకు డుమ్మా కొడుతున్నారు. కూసుమంచి మండలంలోని నాయకన్ గూడెం, కూసుమంచి, మల్లేపల్లి, జీళ్ళచెర్వు కాంప్లెక్స్ పరిధిలోని ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాఠశాలల్లో విద్యార్థులకు పాఠాలు చెప్పకుండానే బయట చక్కర్లు కొడుతున్నారు. వివరాల్లోకి వెళ్తే మండలంలోని నాయకన్ గూడెం, తురకగూడెం, గన్యాతండా, కొక్యాతండా మండల పరిషత్ ప్రాథమిక, జుఝుల్ రావుపేట, ముత్యాల గూడెం ప్రాథమికోన్నత



పాఠశాలల ఉపాధ్యాయులు మండవ నర్సయ్య, లిక్కి వీరబాబు, జర్పుల భద్రు, శంకర్, సుభాషిణి, పద్మ, యాకయ్య, మల్లేపల్లి, పాలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకి చెందిన గోపీకృష్ణ, శ్రీనివాస రాజు, ఎస్జిటీ నాగలక్ష్మి తదితర ఉపాధ్యాయులు ఉన్నతాధికారుల అనుమతి లేకుండానే ఇష్టారీతిన విధులకు ఎగనామం పెడుతున్నారు. పట్టించుకోని కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ లుపాఠశాలలో విద్యార్థులకి విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయులే పాఠశాల విధులకి హాజరు అవుతున్నట్లుగా హాజరు పట్టికలో సంతకాలు పెడుతూ ఎంచక్కా సొంత పనులను చక్కబెట్టుకుంటున్నారు. ఎక్కడైనా పాఠశాలకు విద్యార్థులు గైర్హాజరవుతారు కానీ, పాఠశాల ఉపాధ్యాయులే ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే గతః కొన్ని రోజులుగా విధులకు గైర్హాజరవుతూ ఇష్టారాజ్యంగా విధులకు హాజరు అవుతున్నారు. సాధారణంగా విధులకు హాజరుకాలేని సమయంలో సెలవు కొరకు సంబంధిత పాఠశాల హెడ్ మాస్టర్, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ కి లిఖిత పూర్వకంగా సమాచారం అందించాలి. కానీ అవేమీ లేకుండానే విధులకు హాజరైనట్లుగా హాజరు పట్టికలో సంతకాలు పెడుతూ సంఘాల పేరుతో ఎంచక్కా విలాసాల్లో మునిగి తేలుతున్నారు. రోజువారీగా పాఠశాలలను సందర్శిస్తూ విద్యార్థుల హాజరు పై దృష్టి సారించాల్సిన పాఠశాల కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ లు పట్టించుకోకపోవడంతో వారి ఆడిందే ఆటగా పాడింది పాటగా విధులకు హాజరు అవుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ స్పందించి పాఠశాల హాజరు పట్టికలో సంతకాలు పెడుతూ విధులకు గైర్హాజరవుతున్న ఉపాధ్యాయుల పై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని బిజెపి జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి కోరుతున్నారు.

## క్రీడాకారులకు టీషర్ట్‌ల అందజేత



మహముత్తారం, జనవరి 9, ప్రభాతవార్త

మహముత్తారం మండలంలోని క్రికెట్ క్రీడాకారులకు కాంగ్రెస్ నాయకులు సుదాటి సుగుణాకర్ రావు టీషర్ట్‌లను గురువారం అందజేవారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని అన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు స్నేహపూర్వక వాతావారణం కలిగి ఉండాలని వారు తెలిపారు. కార్యక్రమంలో క్రికెట్ క్రీడాకారులతో పాటు స్థానికులు పాల్గొన్నారు.

## టీజీవో క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త ప్రతినిధి-జయశంకర్ భూపాలపల్లి

గురువారం ఐడిఓసి కార్యాలయంలో టిజీఓ క్యాలెండర్‌ను జయశంకర్ భూపాపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... టీజీఓ క్యాలెండర్ రూపకల్పన చేయడం పట్ల అభినందించారు. ఉద్యోగులు మరియు ప్రజల మధ్య సమన్వయాన్ని పెంచే దిశగా సహాయపడుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, టీజీవో అధ్యక్షులు శైలజ, ప్రధాన కార్యదర్శి అవినాష్, విజయ భాస్కర్ సంధాని, డా. మధుసూదన్, సిద్దార్థ, వాలియా నాయక్, రాములు, శ్రీనాథ్, చిన్నయ్య, గోపాల కృష్ణమూర్తి, ఖాజా మొహినుద్దీన్, శ్రీనివాస్, నాగరాజు తదితర అసోసియేషన్ బాధ్యులు పాల్గొన్నారు.

## బీజేపి మండల అధ్యక్షుడుగా రంజిత్

కాటారం, జనవరి 9, ప్రభాతవార్త

బీజేపి కాటారం మండల అధ్యక్షుడుగా కొత్తపల్లి గ్రామానికి చెందిన పాగె రంజిత్ కుమార్ ఎన్నిక అయినట్టు బీజేపి పెద్దపల్లి సంస్థగత ఎన్నికల అధికారి అయ్యన్న భూమయ్య, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి నియమించారు. రంజిత్ గతంలో విద్యార్థి దశలో ఏబివిపి నాయకునిగా జిల్లా, రాష్ట్ర స్థాయిలో అనేక బాధ్యతలు నిర్వహించి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## అంగన్వాడీ కేంద్రంలో చిన్నారి పుట్టిన రోజు వేడుక



బోనకల్. ప్రభాతవార్త,,

మండల పరిధిలోని కలకోట సొసైటీ ఛైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు మేనల్లుడు లేళ్ల కార్తీక్ నిఖిత కుమారుడు వియాన్స్ పుట్టినరోజు సందర్భంగా ఎస్సీ.బీసీ అంగన్వాడీ కేంద్రాలలో రియాన్స్ నాయనమ్మ లేళ్ల మోనా కుమారి ఆధ్వర్యంలో అంగన్వాడి పిల్లలచే కేక్ కటింగ్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది మరియు గతంలోనే ఎస్సీ అంగనవాడి కేంద్రం నందు కిటికీ డోర్స్ మరమ్మత్తులు మరియు పెయింటింగ్స్ వేపిస్తామని హామీ ఇచ్చిన మేరకు మరమ్మత్తులు మరియు పెయింటింగ్స్ వేయించడం జరిగినది అంగన్వాడి కేంద్రం టీచర్ మరియు ఆయా పిల్లలు వారి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో కర్నాటి రామకోటేశ్వరరావు (కోటి) సతీమణి స్వాతి వారి కుమార్తె కావ్య మరియు అంగన్వాడీ కేంద్రాల టీచర్స్ మరియు ఆయాలు మరియు పిల్లలు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు

## కేజీబివీలో ముందస్తు సంక్రాంతి సంబరాలు



కాటారం, జనవరి 9, ప్రభాతవార్త

కాటారం మండలకేంద్రంలోని కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయంలో గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. హరిదాసులు, బసవన్నాల వేషధారణాలతో పిల్లలు అలరించారు. రంగవల్లులు బొమ్మల కొలువు, భోగిమంటలు, భోగిపళ్లు, గాలిపటాలు ఎగురవేయడంతో పాటు పిండిదంచడం, పిండి తిరగలిలో విసరడం సకినాలు పోయడం సంక్రాంతి పండుగ విశిష్టత గురించి ప్రిన్సిపాల్ చల్ల సునీత వివరించారు. సహకరించిన ఉపాధ్యాయ బృందానికి విద్యార్థినీలకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చల్ల సునీత, విజయ, సరిత, అరుణ, సుజాత, మణిమాల(రాజమణి)2 స్వప్న, కవిత, శ్రీలత, లక్ష్మి, శిరీష, రమ్య, నళినితో పాటు విద్యార్థినీలు పాల్గొన్నారు.

## కారోబర్, సిబ్బంది క్యాలెండర్ ఆవిష్కరణ

మహముత్తారం, జనవరి 9, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర గ్రామ పంచాయతీ కారోబర్ మరియు సిబ్బంది అసోసియేషన్-2025 క్యాలెండర్‌ను గురువారం మహముత్తారం (అడవి ముత్తారం) ఎస్సై మహేందర్ కుమార్ యాదవ్ చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాస రావు, కారోబర్ సంఘం అధ్యక్షులు కాంతల శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఫశోద్దిన్, కో-ఆర్డినేటర్ పుల్యాల రాజు, కారోబర్లు అంకరి శ్రీనివాస్, రజనీకాంత్, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అబ్బుర పరిచిన స్వామి వారి తెప్పోత్సవం

**-చూపరులను కనువిందు చేసిన బాణాసంచా**

**-ఆధ్యంతం ఆధ్యాత్మికతతో నిండిన గౌతమీ తీరం**

**-స్వామి వారి జలవిహారం చూసి తరించిన భక్తజనం**

**-వేలాదిగా పాల్గొన్న భక్తులు**

**-నేడు వైకుంఠ ఉత్తరద్వార దర్శనం**

**-వైకుంఠం నుంచి భూలోకానికి రానున్న ముక్కోటి దేవతలు**

**-వైకుంఠ ద్వారం ద్వారా స్వామి వారిని దర్శించుకోనున్న వేలాదిమంది భక్తులు**

*భద్రాచలం, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో జరుగుతున్న వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలలో అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ అధ్యయనోత్సవాలలో శ్రీసీతారామచంద్రస్వామి వారు దశావతారాలను రోజుకోక అవతారంలో రూపంలో భక్తులకు



దర్శనమిచ్చారు. అయితే గురువారం స్వామి వారిని దేవస్థానంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి సన్నిధానం నుంచి ఊరేగింపుగా మేళతాళాలతో, వేదపండితుల మంత్రోచ్ఛరణల నడుమ బయలు దేరి గౌతమీ నది తీరానికి చేరుకుని గోదావరిలో దేవస్థాన అధికారులతో అత్యంత వైభవోపేతంగా అలంకరించిన హంసవాహనంపై జలవిహారం చేశారు. ఈ విధంగా మొదలైన జలవిహారం 5 పర్యాయాలు నదిలో విహరిస్తుండగా వేదపండితులు మంత్రోచ్ఛరణాలు, మరోవైపు దేవస్థానం సిబ్బంది కాల్చే బాణాసంచా వెలుతూరులతో గౌతమీ నది తీరం ఆధ్యాత్మికతతో పులకరించింది. ఇంతటి సీతారామచంద్రస్వామి వారి దంపతుల తెప్పోత్సవ కార్యక్రమాన్ని వేలాది మంది భక్తులు కన్నులారా చూసి తన్మయత్వంతో పులకరించారు. దీంతో గోదావరి నదీ తీరం జనసంద్రంగా మారింది.

**-ఆధ్యంతం ఆధ్యాత్మికతతో నిండిన గౌతమీ తీరం :** ఆధ్యంతం ఆధ్యాత్మికతతో ఒక పక్క వేదపండితుల మంత్రోచ్ఛరణలతోను, మరోపక్క బాణాసంచా వెలుగులతోను గౌతమీ నదీ తీరాన్ని చూసి తరించిన భక్తులు ఆహా ... భూలోక స్వర్గం అంటే ఇదేనా ...! అని ఆశ్చర్యార్ధకంలో మునిగిపోయే విధంగా రామా ... ఈ జన్మకు ఇది చాలు ... ఇంత అద్భుతమైన దర్శనభాగ్యం కల్పించావు ... మా జన్మ పునీతమైంది అని శ్రీరామనామజపంతో వేలాదిమంది భక్తులు భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. అయితే బయట ప్రపంచంతో సంబంధం లేకుండా భక్తులు ఆధ్యాత్మికతలో మునిగిపోయి పారవశ్యంతో స్వామి వారిని దర్శించుకుంటున్న సందర్భంలో ఇటు శాంతి, భద్రతలకు కానీ, అటు ఆధ్యాత్మికతకు భంగం కలగకుండా అధికారులు కట్టుదిట్టంగా భద్రత చర్యలు చేపట్టారు. అదేవిధంగా బాణాసంచా కాల్చే సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు అవకాశం లేకుండా అధికారులు ముందస్తు జాగ్రత్తగా అగ్నిమాపక సిబ్బందిని సమీప ప్రదేశంలో సిద్ధంగా ఉంచారు. మునుపెన్నడూ లేని విధంగా సమీకృత గిరిజనాభివృద్ధి అధికారి భద్రాద్రి జిల్లాలో



గిరిజనులు అత్యధిక శాతం ఉండడం ఈ జిల్లా విశిష్టతను ఇమడింప జేసే విధంగా గిరిజనులతో ప్రత్యేకంగా గౌతమీ నది తీరాన స్టాల్స్‌ను ఏర్పాటు చేసి గిరిజన ఉత్పత్తుల గురించి బాహ్య ప్రపంచానికి తెలియజేశారు. అంతేకాకుండా జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్ యావత్ భారతదేశంలో భద్రాచలం విశిష్టతను ఇమడింపజేసే విధంగా నదీ తీర ప్రాంతంలో భక్తులను అమితంగా ఆకర్షించడానికి రాత్రి బస చేయడానికి విడిది గృహాల ఏర్పాట్లను, స్వామి వారి దర్శనం భాగ్యం కల్పించడంలోను, భద్రాచల పరిసర ప్రాంతాలలో ముఖ్యమైన టూరిస్టు ప్రాంతాలను పరిచయం చేయడంలోను ప్రత్యేక ఒక ప్యాకేజీను ప్రకటించి సుదూర ప్రాంత భక్తులను మరింత ఆకర్షింపజేశారు. స్వామి వారి సేవలో తెలంగాణ రాష్ట్ర హౌసింగ్ ఎండి విపి గౌతమ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్, వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్, భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ బి.రాహుల్, భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, భద్రాచలం రామాలయం ఈవో రమాదేవి, భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, జిల్లా వివిధ శాఖల అధికారులు, రామాలయం వేద పండితులు, ఉద్యోగులు,అర్చక స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

**-నేడు వైకుంఠ ఉత్తరద్వార దర్శనం :** శుక్రవారం తెల్లవారుజామునే స్వామి వారు వేదపండితుల మంత్రోచ్ఛరణల నడుమ ఉత్తర ద్వార దర్శనం ద్వారా భక్తులకు దర్శనమివ్వనున్నారు. ముక్కోటి ఏకాదశి నాడు స్వామి వారిని దర్శించుకోవడానికి ముక్కోటి దేవతల దివి నుంచి భూలోకానికి తరలి వస్తారని, శ్రీవైకుంఠ ఏకాదశి పరమ పవిత్రమైన రోజు ఉత్తరద్వార దర్శనం ద్వారా స్వామి వారిని దర్శించుకుంటే స్వర్గలోక ప్రాప్తి కలుగుతుందని భక్తులకు అపారమైన నమ్మకం. ఇట్టి వైకుంఠ ఏకాదశి ఉత్తరద్వార దర్శనం కొరకు గత నెల రోజుల ముందు నుంచే అధికారులు ముమ్మరమైన ఏర్పాట్లను చేశారు. భక్తుల సౌకర్యార్థం వివిధ గ్యాలరీలను ఏర్పాటు చేసి వాటి ద్వారా స్వామి వారి ఉత్తర ద్వార దర్శనం కల్పించేటట్లు ఏర్పాట్లు పూర్తి చేశారు. భక్తులందరూ దర్శించుకునేలా 6 సెకార్టులుగా విభజించారు. అదేవిధంగా గత అనుభవాల దృష్ట్యా భక్తుల అంచనా మేరకు 2లక్షల లడ్డూ ప్రసాదం, పులిహోర ప్రసాదాన్ని అందుబాటులో ఉంచారు. భక్తులు ఎవరైనా అస్వస్థతకు గురైన వెంటనే స్పందించి సీపీఆర్ నిర్వహించేందుకు రెవెన్యూ, పోలీసు, గ్రామపంచాయతీ శాఖల సిబ్బందికి సీపీఆర్‌పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను సైతం చేపట్టారు. అదేవిధంగా మొబైల్ మెడికల్ టీంలను నియమించారు. భక్తులందరికి త్రాగునీరు, మజ్జిగ తదితర ప్రసాదాలను దేవస్థానం, వివిధ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో పంపిణీ చేయనునున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు జరగకుండా పోలీసు శాఖ పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను సైతం చేపట్టారు.



# అద్భుతంగా బొమ్మల కొలువు

**- ఆకట్టుకున్న ద్వాదశ జ్యోతిర్లింగాలు**

**- మన సంస్కృతి సంప్రదాయాలు ఎంతో విశిష్టమైనవి**

**- మణుగూరు ఏరియా లేడీస్‌క్లబ్ బొమ్మలకొలువులో డి.హరిణి, జి.సునీత, డి.సుమతి**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి09:*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఇల్లందుక్లబ్ నందు లేడీస్‌క్లబ్ ఆధ్వర్యంలో గురువారం బొమ్మలకొలువు కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఇల్లందుక్లబ్ ఆవరణం పచ్చనితోరణాలు, ఆకర్షణీయమైన రంగవళ్లులు, విద్యుత్‌దీపాల అలంకరణతో పండుగ వాతావరణాన్ని తలపించింది. అన్నిరకాల సహజసిద్ధమైన హరితశోభితంతో కళకళలాడేలా పల్లె అందాలను తలపించాయి. ప్రధాన ఆకర్షణగా ద్వాదశ జ్యోతిర్లింగాలు నిలిచాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సింగరేణి సంస్థ డైరెక్టర్లు డి.సత్యనారాయణ సతీమణి హరిణి,జీ. వేంకటేశ్వరెడ్డి సతీమణి



సునీత, మణుగూరు ఏరియా సేవాఅధ్యక్షురాలు సుమతిలు హాజరయ్యారు. తొలుత సంయుక్తంగా జ్యోతిప్రజ్వళన చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం ఈ వేడుకను ఉద్దేశించి వారు మాట్లాడుతూ బొమ్మలకొలువు అద్భుతంగా ఉందన్నారు. మన సంస్కృతి సంప్రదాయాలు ఎంతో విశిష్టమైనవన్నారు. మణుగూరు ఏరియా లేడీస్‌క్లబ్ సభ్యులు ప్రతి సంవత్సరం సంక్రాంతి సంబరాల్లో భాగంగా బొమ్మలకొలువును ఎంతో వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. అన్నిపనులను పక్కనపెట్టి ఇల్లందు లేడీస్‌క్లబ్ కమిటీ సభ్యులు ఎంతో శ్రద్ధాశక్తులు, భక్తిభావంతో కళాత్మకత ఉట్టిపడేలా బొమ్మలకొలువును తీర్చిదిద్దడం అభినందనీయమని అన్నారు. ముఖ్యంగా ద్వాదశ జ్యోతిర్లింగాలు ఎంతో అద్భుతంగా ఉన్నాయని అన్నారు. ముందుతరాలవారికి బొమ్మల కొలువును, ఆచారవ్యవహారాలను పరిచయం చేయడంలో మహిళలే ముఖ్యభూమిక పోషిస్తున్నారన్నారు. మనం ఏప్రాంతంలో ఉన్నా, ఎంత బిజీగా ఉన్నా, మన సంస్కృతి సంప్రదాయాలను గౌరవించే బాధ్యత అందరిపై ఉందని మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ముందుతరాలవారికి మహిళలు మన సంస్కృతి సంప్రదాయాలను అందించాలన్నారు. ఈ సందర్భంగా మహిళలు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సేవా అధ్యక్షురాలు మధురవాణి, ఇల్లందు ఏరియా సేవా అధ్యక్షురాలు వీసం రమ, మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎం డి. శ్యామ్ సుందర్, డీజీఎం(ఫైనాన్స్) అనురాధ, ఏరియా ఇంజనీర్ ఆర్.శ్రీనివాస్,పీకేఓసీ పీవో లక్ష్మీపతిగౌడ్, కేపీయూజీ ఏజెంట్ వీరభద్రరావు, ఎంఎన్‌జీ ఓసీ పీవో శ్రీనివాసచారి, ఏరియా ప్రాజెక్టు ఇంజనీర్ వీరభద్రుడు, ఆయా ఏరియాల లేడీస్‌క్లబ్‌ల సెక్రటరీలు, సభ్యులు కవిత, హారతి, శ్రీదేవి, స్వాతి, సరిత, లక్ష్మీ, ఇల్లందు లేడీస్‌క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## తుమ్మలచెరువులో బోటింగ్

**రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన పినపాక ఎమ్మెల్యే**

*అశ్వాపురం టౌన్, ప్రభాతవార్త, జనవరి 09.*



మండలంలోని తుమ్మలచెరువు లో గురువారం నాడు బోటింగ్ కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు హాజరై బోటింగ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తుమ్మలచెరువు అనేది సుమారు 1500 ఎకరాల విస్తీర్ణం కలిగి కాకతీయుల కాలంలో నిర్మించబడినదని తెలిపారు. ఈ చెరువు వల్ల కొన్ని వేల ఎకరాల పంటపొలాలకు సాగునీరు అందుతుందని, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. ఈ పర్యాటక కేంద్రం అభివృద్ధికి భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రత్యేక చొరవ చూపి ప్రభుత్వ నిధుల రూపంలో 10 లక్షల రూపాయల మంజూరు చేయించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. డ్వాక్రా మహిళ సంఘాలకు ఈ కేంద్రం నిర్వహణ బాధ్యత అప్పగించడం ద్వారా వారు మరింత అభివృద్ధి సాధించాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సూచించారు. పినపాక నియోజకవర్గం పారిశ్రామికంగా అభివృద్ధి చెందిందని, ఐటీసీ, సింగరేణి, బారాజల కర్మాగారం, బీటీపీఎస్ వంటి ప్రముఖ పరిశ్రమలు ఈ ప్రాంత ప్రజలకు ఉపాధి కల్పిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంక్రాంతి పండుగ వేళ పోలీస్ పహారా పెంచుతున్నాం

## ఊర్లకు వెళ్లేవారు తగిన ముందస్తు జాగ్రత్తలు అవసరం

## దొంగతనాల నియంత్రణకు పటిష్ట రక్షణ చర్యలు

## ప్రతి ఒక్కరూ పోలీస్ నంబర్ ఫోన్లలో ఉంచుకోండి

## జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ సూచనలు

క్రైమ్ ఖమ్మం జనవరి 9 ప్రభాతవార్త : సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని పోలీస్ పహారా పెంచుతున్నామని జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు గురువారం కమిషనరేట్ కార్యాలయం నుండి ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు దొంగతనాలు నియంత్రణకు ప్రతిష్ట రక్షణ చర్యలు తీసుకుంటున్నామని వివరించారు సంక్రాంతి పండగకు ఊర్లకు వెళ్లేవారు తగిన ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు దీనికి అనుగుణంగా ప్రజల సైతం ఒక సహకరించాలని ఊరికి వెళ్లే ప్రజలు ఇంట్లో ఉన్న నగదు బంగారు ఆభరణాలు భద్రపరచుకోవాలన్నారు ఒక్కొక్క సందర్భంలో నగదు బంగారం ఆభరణాలు విలువైన వస్తువులను తమ వెంట తీసుకొని వెళ్ళాలని లేనియెడలో బ్యాంకు లాకర్లో దాచి పెట్టుకోవాలని కోరారు రాత్రి వేళల్లో వీధుల్లో పెట్రోల్ చేస్తున్నామని దొంగతనాలు నివారణకు కాలనీలో నివసిస్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు కమిషనరేట్ పరిధిలోని బస్టాండ్ ఆటో రైల్వే స్టేషన్లో క్షుణంగా తనిఖీ చేయాలని పండుగ ఎవరూ జాగ్రత్తగా ఉండొద్దన్నారు పోలీసుల సూచనలు పరిగణలో తీసుకొని ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం బయటకు కనిపించకుండా వరద తప్పి ఉంచాలని పేర్కొన్నారు ఇంటి ప్రధాన డోర్ లోపల నుంచి లాక్ చేసి పక్క డోర్లకు తాళం వేయడం మంచిదని ఈ పద్ధతిని ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలన్నారు విలువైన వస్తువులు వ్యక్తిగత ఆర్థిక విషయాలు సమాచారాన్ని ఇతరులతో పంచుకోవద్దని చెప్పారు ఇంట్లో కబోర్డ్ లు లేదు ఇతర ప్రదేశంలో ఉంచవద్దు అని ఊరు వెళితే ఇంటి పక్కన వారికి సంబంధిత పోలీసులకు సమాచారం అందించి రాత్రి



సమయాల్లో గస్తీ తిరగడానికి వచ్చినప్పుడు ఇంటి పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తారన్నారు రాత్రి సమయంలో ఏదైనా ఒక రూమ్ లో లైట్ వెలుగుతూనే ఉండేలా ఆన్ చేసి ఉంచాలని అన్నారు అనుమానిత కొత్త వ్యక్తులు ఇంటి చుట్టూ తిరగడం కనిపిస్తే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు మొబైల్ ఫోన్ కి నోటిఫికేషన్ వచ్చే విధంగా ఇంటికి సీసీ కెమెరా అమర్చుకొని ఇంటి బయట నాలుగు దిక్కుల కవర్ అయ్యే విధంగా పెట్టుకోవాలన్నారు చుట్టుపక్కల వారిని తమ ఇంటిని కనిపెట్టి ఉండమని చెప్పి వెళ్ళడం ఇంటికి సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకోవాల్సి ఉంటుందన్నారు ఇంట్లో ఎవరైనా మహిళల వృద్ధులు వద్దకు అపరిచిత లో సమాచారం కావాలంటే వస్తే నమ్మ వద్దన్నారు ఇల్లు విడిచి ఊరు వెళ్ళే ముందు ప్రతి ఒక్కరూ స్థానిక పోలీస్ స్టేషన్ నెంబర్ను తమ ఫోన్ లో ఉంచుకోవడం మంచిదని పోలీసు సూచనలు సలహాలు జాగ్రత్తలు పరిగణలో తీసుకుంటే అంతా క్షేమంగా ఉంటామని కమిషనర్ సునీల్ దత్ స్పష్టం చేశారు




# గేమ్ చేంజర్ పై నగర పోలీసులు ఆంక్షలు

## నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు

## థియేటర్ల వద్ద బాణసంచా కాల్చడం నిషేధం

## హైదరాబాద్ ఘటన దృష్టిలో పెట్టుకొని బందోబస్తు

## టౌన్ ఏసిపి రమణమూర్తి



క్రైమ్ ఖమ్మం జనవరి 9 ప్రభాతవార్త : ఖమ్మం నగరంలో శుక్రవారం రిలీజ్ అవుతున్న గేమ్ చెంజర్ సినిమా ప్రదర్శన దృష్టిలో పెట్టుకొని ఆంక్షలు విధిస్తామని టౌన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎస్వి రమణమూర్తి తెలిపారు జనవరి 10వ తేదీ ఈ సినిమా విడుదల నేపథ్యంలో గురువారం ఈ ప్రకటన విడుదల చేశారు ఉదయం నాలుగు గంటలకు సినిమా ఎగ్స్ట్రా షో సంబంధించిన ఆన్లైన్ టికెట్ లేకుండా చూసుకోవాలన్నారు సినిమా థియేటర్ల పరిసరాల్లోకి ఎవరు కూడా రావద్దని ప్రజలు సినీ ప్రేక్షకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు తొలి రోజు రిలీజ్ దృష్ట్యా పోలీసులు విధించిన ఆంక్షలు పక్కాగా పకడ్బందీగా అమలులో ఉంటాయని పేర్కొన్నారు శాంతియుత వాతావరణంలో ప్రజలు పోలీసులకు సహకరించాలని ఎవరు కూడా అత్యుత్సాహం ప్రదర్శించొద్దని హితవు పలికారు ప్రధానంగా యువత ఆన్లైన్ టికెట్ల సందర్భంగా అనంతరం వరుస క్రమంలో థియేటర్లోకి వెళ్లే సమయంలో క్యూ పద్ధతి పాటించాలన్నారు గత నెలలో హైదరాబాద్ థియేటర్ వద్ద జరిగిన తోకేసులాట ఘటన దృష్టిలో పెట్టుకొని ఎలాంటి సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టామన్నారు థియేటర్ల పరిసరాలకు టికెట్ లేని వారిని అనుమతించడం లేదని ఎవరైనా అల్లర్లకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామన్నారు థియేటర్ల వద్ద బాణసంచా కాల్చడం నిషేదించామని యాజమాన్యం కూడా ప్రజలు సినీ అభిమానులతో మంచి వాతావరణంలో సినిమా వీక్షించే విధంగా చూసుకోవాలన్నారు ఒకవేళ నిబంధన అధికమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులకు సహకరించాలని కోరారు .

# పర్యాటక ప్రాంతంగా ఖమ్మం ఖిల్లా అభివృద్ధి

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

## ఖిల్లా పైకి వెళ్లే రోప్ వే మార్గం, జాఫర్ బావి పునరుద్ధరణ పనులు, సుందరీకరణ చేసే ప్రాంతాలను సందర్శించిన కలెక్టర్

ఖమ్మం, జనవరి 9, ప్రభాత వార్త :



ఖమ్మం ఖిల్లా పైకి వెళ్లేందుకు ఏర్పాటు చేయనున్న రోప్ వే, జాఫర్ బావి అభివృద్ధి తో ఖమ్మం పర్యాటక ప్రాంతంగా మారుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం ఖమ్మం ఖిల్లా ప్రాంతం పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దడంలో భాగంగా జాఫర్ బావి పునరుద్ధరణతో పాటు, పర్యాటకులు సురక్షితంగా ఆహ్లాదకర వాతావరణంలో ఖిల్లా పైకి వెళ్లి సందర్శించే విధంగా రోప్ వే ఏర్పాటుకు కలెక్టర్ ఖిల్లా మెట్ల మార్గం ద్వారా అధికారులతో కలిసి ఖిల్లా పైకి వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఖమ్మం ఖిల్లాకు రోప్ వే ఏర్పాటుకు అనువుగా ఉండే మార్గం, ఎక్విప్మెంట్, ఖమ్మం ఖిల్లాకు రావడానికి రోడ్డు అనుకూలత, పార్కింగ్, టాయిలెట్స్ ఏర్పాటుపై పరిసరాలను తిరిగి కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. అంతకుముందు జాఫర్ బావిని, బావి వైపు జరుగుతున్న అభివృద్ధి పనులను అదనపు కలెక్టర్ డా. శ్రీజతో కలిసి కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఖిల్లాపై పర్యాటకు లకు ఆహ్లాదం కలిగే విధంగా సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. మంత్రుల ఆదేశాల మేరకు ప్రజలకు అనుకూలంగా, ఖిల్లాకు పూర్వ వైభవం వచ్చే విధంగా తీర్చిదిద్దుతామని అన్నారు. సందర్శకులు ఖిల్లాకు ఎక్కడా కూడా ఇబ్బందులు కలగకుండా వచ్చేలా ఏర్పాట్లతో పాటు ప్రత్యేక హంగులతో లైటింగ్, అనువైన పార్కింగ్ పనులు ప్రారంభిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జిల్లా పర్యాటక శాఖ అధికారి సుమన్ చక్రవర్తి, అర్బన్ తహసీల్దారు రవికుమార్, మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు ఉన్నారు.



# సప్తవర్ణ శోభితంసంక్రాంతి సంబురం

## ఎస్.ఆర్ బి.జి.ఎన్.ఆర్ డిగ్రీ కళాశాల లో సంక్రాంతి వేడుకలు

ఖమ్మం విద్యా విభాగం జనవరి 9, ప్రభాత వార్త:



నేలమ్మ బంతి పువ్వైన వేళ చేతులన్నీ రంగవల్లులై కొలువు దీరిన వేళఎస్.ఆర్.బి.జి.ఎన్.ఆర్ కళాశాల లో గురువారం సాంస్కృతిక మహిళాసాధికారత ఐ.క్యూ.ఏ.సి విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో ముందస్తుగా రంగవల్లి ముగ్గుల పోటీలను నిర్వహించారు. విద్యార్థినులు వేసిన ముగ్గులు సంక్రాంతి శోభను ఇనుమడింప చేశాయి. కార్యక్రమంలో సాంస్కృతిక, మహిళా సాధికారత, ఐ.క్యూ.ఏ.సి విభాగాల కోఆర్డినేటర్స్ డా.కవిత, డా.జె.అనురాధ, డా.సునంద, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డా.రమాసత్యవతి, మహిళా అధ్యాపకులు డా.జె.అనిత, డా.డి.సుజాత, అనిత కుమారి, డా.నర్సమ్మ , కనకదుర్గ, వైస్ ప్రిన్సిపాల్ డా.బానోత్ రెడ్డి తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన నాయి బ్రాహ్మణ సంఘం

## కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన దుర్గాప్రసాద్

ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి

నాయి బ్రాహ్మణ సంఘంలో ఉన్న పలువురు నాయి బ్రాహ్మణులు గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. తెలంగాణ రాష్ట్ర నాయిబ్రాహ్మణ సమైక్య సంక్షేమ సేవా కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గజ్జెల్లి వెంకన్న ఆధ్వర్యంలో ఆ సంఘం నాయకులు కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు సమక్షంలో జాయిన్ అయ్యారు. ఈ సందర్భంగా వారిని పార్టీలోకి సరంగా ఆహ్వానించి జిల్లా అధ్యక్షులు వాళ్ళ దుర్గాప్రసాద్ అభినందనలు వారికి అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, పోట్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ దుబ్బకుల వెంకటప్పయ్య ని నాయిబ్రాహ్మణ సమైక్య సంక్షేమ సేవా కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గా నియమించడం జరిగింది ఇది తక్షణమే అమల్లోకి వస్తాయని తెలియజేసినారు.. అందరు కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషిచేయాలని కోరారు. కాంగ్రెస్ కార్యనిర్వాహక అధ్యక్షులు నాగర్ల దీపక్ చౌదరి, ఓ బి సి జిల్లా ఉపాధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాస్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ రషీద్ లు పాల్గొన్నారు. అదే విధంగా ఈ క్రింది నాయి బ్రాహ్మణ నాయకులు కాంగ్రెస్ కండువాలు కప్పుకొని కాంగ్రెసు తీర్థం పుచ్చుకున్నారు యం. హరి, జే. రామారావు, ఆవుదుర్తి శేఖర్, యం.రమేష్, యం.రిషి, యం.రాజేష్, యం.సరోజ, జీ. లోకేష్, జీ, మల్లిక, ఆర్.చరణ్, వెళ్ళమండల్ పద్మ, దినకొండ స్వప్న, తురక హేమ, జంపాల నాగశ్రీ, బలబతుల పార్వతమ్మ, జంపాల సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయికి త్రివేణి విద్యార్థి ఎంపిక

ఖమ్మం విద్యా విభాగం జనవరి 9 ప్రభాత వార్త, ప్రభాత వార్త: జనవరి 7 నుండి మూడు రోజుల పాటు జడ్చర్ల పోలేపల్లి సెజ్ ఎస్ ఎం ఐ ఎం ఎస్ స్కూల్ లో జరిగిన రాష్ట్ర స్థాయి బాలల విధ్యా వైజ్ఞానిక ప్రదర్శనలో ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాల కు చెందిన విద్యార్థి మిల్లెట్స్ ఆవశ్యకత అనే అంశం మీద సెమినార్ లో 9వ తరగతికి చెందిన హరిచందన రాష్ట్ర స్థాయిలో మొదటి బహుమతి గెలుపొంది జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ బహుమతిని జడ్చర్ల ఎంఎల్ఏ జనంపల్లి అనిరుధ్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా సైన్స్ అధికారి జగదీష్, జిల్లా ఎన్ సి ఎస్ సి కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు, త్రివేణి స్కూల్ సెంట్రల్ సైన్స్ ఆఫీసర్ సుబ్బారావు పాల్గొన్నారు. ఈ అంశానికి షరీఫ్ గైడ్ టీచరుగా వ్యవహరించారు. బహుమతి సాధించిన విద్యార్థిని పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు.






# అభివృద్ధే ప్రధాన ధ్యేయం

- ప్రజలకు అమూల్యమైన సేవలు
- మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రూ.70లక్షల వ్యయంతో నిర్మించే అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే పాయం శంకుస్థాపనలు

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 09 :*

అభివృద్ధే ప్రధాన ధ్యేయమని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన గురువారం మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సింగరేణి సీఎస్ఆర్ నిధులు రూ.70లక్షల వ్యయంతో నిర్మించే అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. సింగరేణి సంస్థ మణుగూరు ఏరియావారి సౌజన్యంతో మండలంలో ఎన్నోరకాల అభివృద్ధి పనులు నిర్వహించడం జరుగుతుందన్నారు. రూ.10లక్షల అంచనావ్యయంతో ఆర్వో ప్లాంటు, రూ.35లక్షల వ్యయంతో స్టాఫ్‌రూమ్, రూ.25లక్షల వ్యయంతో రిపేరింగ్ పనులకు శంకుస్థాన, ప్రారంభోత్సవాలు నిర్వహించడం జరిగిందన్నారు. సింగరేణి సంస్థ యాజమాన్యం మండలంలో ప్రజలకు అమూల్యమైన సేవలు అందజేసేందుకు దోహదపడుతుందన్నారు. అన్నిరంగాల్లో పినపాక నియోజకవర్గాన్ని అగ్రభాగాన నిలబెట్టేందుకు రాష్ట్రప్రభుత్వం పెద్దఎత్తున నిధులు మంజూరుచేస్తుందని, ఇప్పటికే అనేక అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. మరిన్ని నిధులు తీసుకువచ్చి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఏరియా ఏజీఎం (సివిల్) డి.వెంకటేశ్వర్లు, డీజీఎం (పర్సనల్) ఎస్.రమేష్, ఐటీడీఏ డీఈ మధుకర్, మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ దొడ్డి భద్రయ్య, ఏఈ ప్రసాద్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సత్యప్రకాష్, జీఎంపీటీ ప్రిన్సిపాల్ శాంతిసుధ, మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, మండల, పట్టణ కాంగ్రెస్‌పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కమ్మ మహాజన సంఘం ముగ్గుల పోటీలు

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 09 :*



మణుగూరు మండల కేంద్రంలోని కిన్నెర కళ్యాణ మండపం ఆవరణంలో మండల కమ్మ మహాజన సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి ఉత్సవాల్లో భాగంగా మహిళలకు గురువారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి ప్రియాంక రూ.3116, ద్వితీయ బహుమతి శ్రావణి రూ.2116, తృతీయ బహుమతి యలమాటి హరిణి రూ.1116 నగదు బహుమతులు అందుకున్నారు. అనంతరం నూతన సంవత్సరం 2025 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. డీసీసీబీ డైరెక్టర్ తుల్లూరి బ్రహ్మయ్య, మాజీ జడ్పీటీసీ పోశం నర్సింహారావు, మాజీ వైస్‌ఎంపీపీ కరివేద వెంకటేశ్వరరావు, నెల్లూరి నాగేశ్వరరావు, కుడితిపూడి వెంకటేశ్వరరావు, ఉప్పలపాటి వెంకటరాంబాబు, ఎలమాటి పూర్ణచందర్‌రావు, మేదరమెట్ల యాదగిరి, పుచ్చకాయల శంకర్, వి.చెన్నకేశవరావు, పి.భాస్కర్, వి.రమేష్, డి.హరి, వెంకట్, శ్రీనివాసరావు, అచ్చయ్య, ఉమాకర్, సురేష్, వేణు, వెంకటేశ్వరరావు, రాము, గీత, ప్రభావతి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## నివాళులు అర్పించిన ఎమ్మెల్యే

*అశ్వాపురం టౌన్, ప్రభాతవార్త, జనవరి 09:*



మండల పరిధిలోని రామచంద్రపురం గ్రామానికి చెందిన మద్ది శంకర్ రెడ్డి బుధవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలుసుకున్న పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వారి స్వగృహానికి వెళ్లి శంకర్ రెడ్డి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం లో నెల్లిపాక సొసైటీ అధ్యక్షులు తుక్కాని మధుసూదన్ రెడ్డి, అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య , కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదె కేశవరెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, బూరెడ్డి వెంకటరెడ్డి,మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్లేట్లు గ్లాసులు వితరణ

*బూర్గంపహాడ్, జనవరి 9 ప్రభాతవార్త:*

బూర్గం పహాడ్ మండల పరిధిలోని సారపాక పంచాయతీ పరిధి గాంధీ నగర్ లో నీ రెండు అంగన్వాడి కేంద్రాల లో హోప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు గురువారం వితరణగా అందించారు. ఆ సంస్థ వ్యవస్థాపకులు ,చైర్మన్ డి ప్రసన్న కుమార్ సిడిపిఓ రేవతి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా సిడిపిఓ హోప్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ప్రసన్నకుమార్ విద్యార్థులకు మానవత్వంతో సహాయం చేయడం హర్షనీయమని ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ట్రస్ట్ చైర్మన్ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ తన సంస్థ ద్వారా పలు సేవ కార్యక్రమాలు చేపడుతున్నామని వాటిలో భాగంగానే ఈ అంగన్వాడి కేంద్రాలలో విద్యార్థులకు ప్లేట్లు అందించడం జరిగిందని తెలిపారు. నిసహాయులకు ,పేదవారికి సహాయం అందించటమే తమ సంస్థ ప్రధాన ఉద్దేశం అని అన్నారు . సంస్థ సభ్యులు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు ,విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో వార్త పత్రిక పాత్ర అభినందనీయం

*పినపాక ప్రభాత వార్త జనవరి 9.*



తహసిల్దార్ అద్దంకి నరేష్.అన్ని వర్గాల ప్రజల సమస్యలను పరిష్కరించడం పత్రికల పాత్ర విలువైనది అని మండల తాసిల్దార్ అద్దంకి నరేష్ అన్నారు.ఈ సందర్భంగా మండల కేంద్రం పినపాక తాసిల్దార్ కార్యాలయంలో వార్త దినపత్రిక 2025 క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కరించడంలోనూ, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేయడంలో వార్త పత్రిక అందిస్తున్న కృషి అభినందనీయమని ఆయన అన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారిదిగా ఉంటూ మారుమూల ఏజెన్సీ ప్రాంతంలోని ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించడంలో వార్త పత్రిక ముందుంటుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో కార్యాలయ రెవిన్యూ ఇన్స్పెక్టర్లు బాలకృష్ణ రమేష్,సీనియర్ అసిస్టెంట్ రమేష్, జూనియర్ అసిస్టెంట్ లు రోశయ్య, సురేష్, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి నిమ్మల వెంకన్న,పినపాక మాజీ సర్పంచ్ గొగ్గల నాగేశ్వరావు,రిపోర్టర్ కట్టా శ్రీనివాసరావు, ములుగు జిల్లా వార్త స్టాపర్ యగమాటి గంగాధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ విద్యాలయంలో ముందస్తు సంక్రాంతి సంబురాలు

*చర్ల, ప్రభాతవార్త :*



చర్ల మండలంలోని రాహుల్ విద్యాలయంలో ముందస్తుగా సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భోగిమంటలు వేయుట, చిన్నపిల్లలకు భోగి పళ్ళు పోయుట, రంగవల్లులు తీర్చడం , పొంగలి చేయడం మరియు గొబ్బెమ్మలు, బొమ్మల కొలువు వంటివి చోటు చేసుకున్నాయి. హరిదాసు కీర్తనలు డూ డూ బసవన్న అంటూ గంగిరెద్దు ఆటపాటల నడుమ పిల్లలు, పెద్దలు అంతా ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులు మాట్లాడుతూ పురాణాలను గురించి ఈ తరం పిల్లలకు తెలియజేయాలని మరియు ప్లాస్టిక్ బొమ్మలతో ఆడటం మంచిది కాదనే ఒక చక్కని సందేశాన్ని ఇవ్వాలనే ఉద్దేశంతోను ఈ అందమైన బొమ్మల కొలువు ఏర్పాటు చేశామని అన్నారు. మరియు డాక్టర్ డి. ఎన్. కుమార్ గారి సహకారం, విద్యార్థుల తల్లిదండ్రుల ప్రోత్సాహం ఉండడం వల్లనే ఈ కార్యక్రమాన్ని ఇంత చక్కగా నిర్వహించామని వీరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఉపాధ్యాయ బృందం ఈ కార్యక్రమానికి హాజరైన మహిళలకు చిన్న పిల్లలచే తాంబూలాలు ఇప్పించడం జరిగింది. పాఠశాల ప్రిన్సిపల్ వర్మరాజు, వైస్ ప్రిన్సిపల్ నరసింహారావు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సిఎమ్ఆర్ఎఫ్ చెక్కుల పంపిణి

**పదిహేను లక్షల రూపాయల చెక్కులు పంపిణి**

*అశ్వాపురం టౌన్,ప్రభాతవార్త, జనవరి 09.*



అశ్వాపురం మండల పర్యాటనలో భాగంగా అశ్వాపురం దోసపాటి రంగారావు ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన దిలీళినీ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి విచ్చేసి అశ్వాపురం మండలానికి చెందిన లబ్ధిదారులకు 15,00000 లక్షల విలువ గల చెక్కులను 39 మంది లబ్ధిదారులకు పంపిణీ చేసిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.ఈ సందర్భంగా పాయం మాట్లాడుతూ కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని, రాష్ట్రంలోని పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, మీ కుటుంబంలో అనారోగ్య పాలై మెరుగైన వైద్యం చేపించుకుని ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న కుటుంబాలకు ఆసరాగా ఉండేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం సహాయ నిధి చెక్కులను అందజేస్తుందని ఈ డబ్బులు జాగ్రత్తగా మీ కుటుంబ అవసరాలకు వాడుకోవాలని తెలిపారు. అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య , కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పర్యటించిన జిల్లా విద్యాశాఖ అధికారి ఎం వెంకటేశ్వర చారి

*పినపాక ప్రభాతవార్త జనవరి 9.*

జిల్లా విద్యాశాఖ అధికారి ఎం వెంకటేశ్వర చారి గురువారం మండలంలో పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పినపాక,కరకుగూడెం మండలలో గల ప్రధానోపాధ్యాయులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు.సమావేశంలో అయన మాట్లాడుతూ పాఠశాలలోని ప్రతి విద్యార్థికి ఏపిపిఏఆర్ ఐడి ఆన్లైన్లో నమోదు చేసే విదంగా ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఎఫ్ఎల్ఎన్, ఎఫ్ఆర్ఎస్,ఎఫ్ఆర్ ఎస్,యూడిఎస్ఐఈ మధ్యాహ్న భోజనం ఆన్లైన్ నమోదు తదితర ఆన్లైన్ పనులు ఎప్పటికప్పుడు సకాలంలో నమోదు చేయాలన్నారు. ఏఎమఓ నాగరాజు శేఖర్ విద్యాబోధనలో తీసుకోవాల్సిన మెలకువల గురించి వివరించారు.జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ సతీష్ కుమార్ ఏపిపిఏఆర్ ఐడి ఆన్లైన్లో నమోదు చేసే విధానంపై అవగాహన కల్పించారు. అదేవిదంగా మండలానికి మంజూరైన నవోదయ పాఠశాల తాత్కాలిక వసతిని కరకగూడెం కేజీబీవీలో ఏర్పాటు చేసేందుకు అవసరం అయిన సౌకర్యాలను అయన పరిశీలించారు. కేజీబీవీని తనిఖీ చేసిన ఆయన పాఠశాల బాలికల విద్యాసామర్థ్యాలను పరిశీలించి జిల్లా విద్యాశాఖ అధికారి సిబ్బందికి పలు సూచనలు చేశారు.కార్యక్రమంలో పినపాక,కరకగూడెం మండలకు చెందిన మండల విద్యాశాఖ అధికారులు కే నాగయ్య,మంజుల లు పాల్గొన్నారు.

## ఉన్నత పాఠశాలలను సందర్శించిన ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

టేకులపల్లి, ప్రభాతవార్త:

సులానగర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలను ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సి రెడ్డి గురువారం సందర్శించారు. ముందుగా ప్రార్ధన సమయానికి పాఠశాలకు చేరుకునే విద్యార్థులు ఉపాధ్యాయులతో పాటు ప్రార్ధనలో పాల్గొని విద్యార్థుల ప్రార్ధనా తీరును పరిశీలించి ఉపాధ్యాయులను అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడారు.... విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ విద్యా రంగంలో రక్షించడానికి మండలిలో తన వంతు పాత్రను పోషిస్తున్నానని ఉపాధ్యాయ సమస్యలతో పాటు జీవో 317 బాధిత ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించడం కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల కోయగూడెంను సందర్శించి పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. అక్కడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు గిరిజన సంక్షేమ శాఖలో పండిట్ అప్డేట్ సమస్యను అతి త్వరలో పరిష్కారం చూపిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లంపాటి వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు వాసం వరలక్ష్మి, రాష్ట్ర కమిటీ సభ్యులు కిషోర్ సింగ్, టేకులపల్లి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శి మాన్సింగ్, హరికుమార్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు వీరన్న, రవి, గురుప్రసాద్, టి లక్ష్మణ్, జిల్లా క్రీడా కన్వీనర్ బి మంజీలాల్, ఉపాధ్యాయులు సునీత, కృష్ణకుమారి, ముత్తు బాయమ్మ, దీప, వెంకటరెడ్డి, లక్ష్మయ్య, మురళి, ఎం బాలు తదితరులు పాల్గొన్నారు.

## జిఎం కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ ధర్నా

ఇల్లందు అర్బన్, ప్రభాతవార్త :

ఎఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యునీయన్ ఆద్వర్యంలో స్థానిక జీఎం కార్యాలయం ముందు కార్మికులు ధర్నా నిర్వహించారు తొలుత సమస్యలతో కూడిన వినతిపత్రం జనరల్ మేనేజర్ వీసం కృష్ణయ్య కు అందజేశారు అనంతరం ధర్నా ఉద్దేశించి బ్రాంచ్ కార్యదర్శి యండి నజీర్ అహ్మద్ మాట్లాడుతూ సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు జీవో నెంబర్ 22 ప్రకారం వేతనాలను పెంచాలని, ఈఎస్ఐ ను అమలు చేయాలని, సంక్రాంతి పండుగ నేపథ్యంలో తక్షణమే వేతనాలు చెల్లించాలని తదితర సమస్యల పరిష్కారించాలని గతంలో సమస్యల పరిష్కరం కొసం సింగరేణి యాజమాన్యం 2022లో నిరవధిక సమ్మె సందర్భంగా చేసుకున్న ఒప్పందంలోని పెండింగ్ అంశాలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.గత 6 నెలల నుండి ఈఎస్ఐ కి చెల్లించవలసిన డబ్బులను తక్షణమే జమ చేసి కాంట్రాక్ట్ కార్మికులందరికీ ఈఎస్ఐ కార్డులను ఇవ్వాలని,కాంట్రాక్ట్ కార్మికులందరికీ సీఎంపిఎఫ్ పాస్ పుస్తకాలు ఇవ్వాలని, సంక్రాంతి పండగ సమీపిస్తున్న నేపథ్యంలో తక్షణమే వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు.కాంట్రాక్ట్ కార్మికులు చేస్తున్న పని ఆధారంగా స్కిల్డ్ , సెమిస్కిల్డ్ , హైలీ స్కిల్డ్ వేతనాలను చెల్లించాలని తదితర సమస్యల వారు డిమాండ్ చేసారు ఈ కార్యక్రమంలో ఎఐటియుసి డివిజన్ అద్యక్షులు జంగంపల్లి మోజెస్,ఎంశ్రీనివాస్,పండు, లక్ష్మణ్, రాజలింగం, భావ్ సింగ్, తరుణ్, సురేష్, జగన్, ప్రణయ్,రాము, భువనేష్, సర్వయ్య, రవి, నీల ప్రసాద్ ,రాజ్ కుమార్ ,సుధీర్ ,గంగా, జమున,లీలావతి,కనకతార,ఎల్లమ్మ, సైదా పాల్గొన్నారు..

## అజ్గర్ ఆశయాల సాధనకై కృషి చేద్దాం

గుండాల, ప్రభాతవార్త :

సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ గుండాల మండల నాయకులు కామ్రేడ్ అజ్గర్ సంతాప సభ,మరియు స్థూప ఆవిష్కరణ ఈరోజు గుండాల మండల కేంద్రం లో కామ్రేడ్ యాసార వెంకన్న అధ్యక్షతన జరిగింది. ఈ సంతాప సభకు ముందు ర్యాలీ నిర్వహించి, ఎస్.కె అజ్గర్ స్థూపాన్ని సిపిఐ (ఎంఎల్ )న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ అవునూరి మధు, గౌని ఐలయ్యలు ఆవిష్కరించారు. ఈ సభను ఉద్దేశించి సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు గౌని ఐలయ్యలు మాట్లాడుతూ 1991 నుండి విప్లవోద్యమంలో పనిచేసిన కామ్రేడ్ అజ్గర్ మరణం ఈ విప్లవోద్యమానికి తీరని లోటని వారు అన్నారు. కామ్రేడ్ అజ్గర్ శత్రువుల దాడులు, అక్రమ కేసులు, నిర్బంధాలను ఎదుర్కొని ఈ విప్లవోద్యమంలో పనిచేశాడని, ఆయన త్యాగం మరువలేనిదని వారు కొనియాడారు. భూమి బుక్తి ఈ దేశ విముక్తి కోసం కామ్రేడ్ బాటన్న,లింగన్న బాటలో ప్రయాణించిన వ్యక్తి కామ్రేడ్ అజ్గర్ అజ్ఞాతదళాలకు కొరియర్ గా వ్యవహరిస్తూ పార్టీరహస్యాలను తన కడుపులో దాచుకొని చిరునవ్వు నే చిరునామగా మార్చుకొని శత్రువులను సైతం మిత్రులుగా మార్చుకొని ప్రయాణించిన వ్యక్తి అని వారన్నారు. రాజ్యం పోలీస్ నిర్బంధాలను తట్టుకొని నిలబడ్డ వ్యక్తి ఎందరో అమరవీరులు తన కండ్ల ముందే మరణిస్తుంటే గుండె చదరక్క గుండె ధైర్యంతో తన సహచరులని ముందుకు నడిపిస్తూ విప్లవోద్యమంలో పనిచేశారు. కుటుంబం ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొన్న తన చిరునవ్వుతో అనేకై సమస్యలను పరిష్కరించుకుంటూ ఈ విప్లవ ఉద్యమాలకు అండగానిలబడ్డాడు. కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి నాయకత్వం ఏర్పడిన ప్రతిఘటన పోరాట లైనులో తను నమ్మిన

## విద్యా రంగ సమస్యలను పరిష్కరించాలి

గుండాల, ప్రభాతవార్త :




వరంగల్ ఖమ్మం నల్గొండ నియోజకవర్గాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సి రెడ్డి గురువారం గుండాల మండలంలోని టి టి డబ్ల్యూ ఆర్ జె సి బాయ్స్ గుండాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల గుండాల మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుండాల లను సందర్శించి ఉపాధ్యాయ అధ్యాపకుల ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సి రెడ్డి మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్నటువంటి డిఏలను విడుదల చేయాలని, ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న పార్ట్ టైం టీచర్లకు,కేజీబీవి టీచర్లకు, ఎస్ ఎస్ ఏ ఉద్యోగులకు మినిమం టైమ్స్ స్కేల్ వర్తింపచేయాలని, గురుకుల పాఠశాలల్లో పని వేళలు మార్చాలని, ఇ కుబేర్ లో పెండింగ్ ఉన్న బిల్లు లను చెల్లించాలని కోరారు.అన్ని రకాల గురుకుల పాఠశాలలో రెండు డిప్యూటీ వార్డెన్ పోస్ట్ లు మంజూరు చేయాలని కోరారు. ఈ ఆరు సంత్సరాల కాలం లో ఉత్తమ పనితీరు కనపరిచారని ఉపాధ్యాయులు, అధ్యాపకలు తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు.తమ మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపిస్తామని తెలిపారు. ఈ సందర్శన లో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి. హాతీరామ్, అల్లపల్లి ప్రధాన కార్యదర్శి సురేష్,గుండాల మండలం అధ్యక్ష కార్యదర్శులు పి.బాలస్వామి. రూప్ సింగ్, కార్యదర్శులు సురేశ్ . బాలోజి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ ను సన్మానించిన పారిశుధ్య కార్మికులు



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :

ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావును ఘనంగా సన్మానించిన మున్సిపల్ శానిటేషన్ కార్మికులు ఘనంగా సన్మానించారు. గురువారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరంలో చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావుని, నాయిని కృష్ణ, సంజీవ్ సిహెచ్ కుమార్ బోయపోతుల వెంకన్న, భూలక్ష్మి భారతి, ఉమా, చైర్మన్ని శాలువా కప్పి దండ వేసి స్వీట్ తినిపించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాల మున్సిపాలిటీ పాలకవర్గంలో పొందని హక్కులు సదుపాయాలు ఈ పాలకవర్గ కాలంలో మా కార్మికులు పొందారన్నారు. 26 జనవరి ఆగస్టు 15న ఇల్లందు మున్సిపాలిటీలో కలెక్టర్ గారి చేతుల మీదుగా బెస్ట్ అవార్డులు తీసుకున్నామన్నారు. పనికి సంబంధించి రాజీ లేకుండా వెంటబడి పని చేయించాడని అన్నారు. కార్మికుల హక్కులు సౌకర్యాలు కూడా అమలు చేశారని అన్నారు. హెల్త్ క్యాంపులు బట్టలు కొబ్బరినూనె చెప్పులు కరోనా కష్ట సమయంలో మాపనికి గుర్తింపుగా ఇల్లందు పట్టణ ప్రజలందరూ కూడా మాసేవలను గుర్తించి ఈపాలకవర్గం హయాంలో మమ్ములను ప్రోత్సహించి ఈ ఐదు సంవత్సరాల కాలం గడిచినందుకు వారు మాపట్ల వ్యవహరించిన తీరుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. జనవరిలో పదవీకాలం ముగియడంతో చైర్మన్ ను సన్మానించామని అన్నారు. కార్యక్రమంలో, కౌన్సిలర్స్ వారా రవి, అంకపాక నవీన్ మున్సిపల్ కార్మికులు సంధ్య వరలక్ష్మి బండారు లక్ష్మి నాగమణి వీరస్వామి నాగరాజు గొల్లమంద రాములు,అనిల్, ఉప్పరి కృష్ణ శ్రీధర్ రవి తదితరులు పాల్గొన్నారు.

---

సిద్ధాంతం కోసం మరణించేవరకు పని చేశాడని వారు అన్నారు. పాలేరుల జీతాల పెంపుకై తునికాకు రేట్ల పెంపుకై కూలి రేట్ల పెంపుకై అనేక పోరాటాలు రైతుకూలీ సంఘం తరఫున చేసి ప్రజల మందలను పొందిన వ్యక్తి పార్టీ ఇచ్చిన పిలుపుని అందుకుని నీతి నిజాయితీతో కట్టుబడి పని చేశాడన్నారు . కామ్రేడ్ బాటన్న బాటలో, లింగన్న మాటలతో, అమరుడు ముక్తార్ పాష బంధుత్వంతో ఈ విప్లవోద్యమంలో ఆయన అడుగు పెట్టాడు కామ్రేడ్ మరణం ఈ విప్లవోద్యమానికి తీరని లోటు అని వారు అన్నారు. ఈ కార్యక్రమానికి ముందుగా జెండా ఆవిష్కరణను సీనియర్ నాయకులు కామ్రేడ్ పెంటన్న ఆవిష్కరించగా, కామ్రేడ్ అజ్గర్ కు రెండు నిమిషాలు సంతాపం ప్రకటించి మోనం పాటించారు




### ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## సీఎం రిలీఫ్ ఫండ్ అందించిన కాంగ్రెస్ నాయకులు



ఇల్లందు, జనవరి 9, ప్రభాతవార్త:

మండలంలోని ఎల్లాపురం గ్రామానికి చెందిన కన్నమ్మకు వైద్య ఖర్చులకు సంబంధించిన ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ.28,000ల చెక్ ను కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల రాము ఆమె కుటుంబానికి అందించారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు తాటి బిక్షం, పూనెం సురేందర్, కృష్ణ ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## మహిళాటీచర్ ను ఆదర్శంగా తీసుకోవాలి



టేకులపల్లి, ప్రభాతవార్త:

భారతదేశపు తొలి ముస్లిం మహిళ ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త ఫాతిమా షేక్ జయంతి కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు బొమ్మనపల్లి మండల పరిషత్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో నిర్వహించినట్లు పాఠశాల హెచ్ఎం ఎం జ్యోతిరాణి తెలిపారు. ఈ సందర్భంగా ఫాతిమా షేక్ చిత్రపటానికి పూలమాల వేసి ఆమె చేసిన సేవలను కొనియాడారు.ఆమె జీవితం నేటి టీచర్ లకు ఆదర్శ ప్రాయమని కొనియాడారు. విద్యార్థులకు ఆమె జీవిత చరిత్ర గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో బొమ్మనపల్లి జడ్పీహెచ్ఎస్ స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం మంగీలాల్, టీచర్ జర్పుల పద్మ, ఐ ఈ ఆర్ పి టీచర్ నీరజా షారోన్, ఏండిఎం నిర్వహకులు సరోజ, పార్వతి,విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలి

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :

విద్యార్థులు చదువులతోపాటు క్రీడల్లో రాణిస్తేనే మానసికంగా దృఢత్వం గా ఉంటారని హెచ్ఎం అన్నారు . జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొమరారం జనవరి 26 సందర్భంగా ఆటల పోటీలను మాజీ ఎంపిటిసి శ్రీ బిచ్చన్న ఘనంగా ప్రారంభించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి విద్యార్థులకు ఆటల పట్ల తనకున్న ఆసక్తిని విద్యార్థులు చదువుతోపాటు ఆటలలో కూడా రాణించాలని అప్పుడే సర్వతోముఖాభివృద్ధికి అవకాశం ఉంటుందని విద్యార్థులు నిర్దేశించి మాట్లాడారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జ్ హెచ్ఎం జి లింగానాయక్ పాఠశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు వార్డ్ మెంబర్ శాంతారావు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## సౌత్ఇండియాకు ఎంపికైన జడ్పీ స్కూల్ టీఎల్ఎం

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 09 :



మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో జరిగిన రాష్ట్రస్థాయి బాలవైజ్ఞానిక ప్రదర్శనలో మణుగూరు జడ్పీ కోఎడ్యుకేషన్ హైస్కూలుకు చెందిన బయోసైన్స్ ఉపాధ్యాయులు కె.పరమయ్య ప్రదర్శించిన నమూనా సౌత్ఇండియాకు ఎంపికైంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి, కలెక్టర్ విజయేందరబోయి చేతులమీదుగా పరమయ్య జ్ఞాపికను అందుకున్నారు. ఈ ప్రదర్శనకు 33జిల్లాల నుంచి 48నమూనాలు ప్రదర్శించగా పరమయ్య తయారుచేసిన టీఎల్ఎం నమూనా తృతీయస్థానంలో నిలిచి పాండిచ్చేరిలో జరిగే సౌత్ఇండియా ప్రదర్శనకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం కె.పరమయ్యను భద్రాద్రి కొత్తగూడెం డీఈఓ చలపతిరాజు, సంపత్‌కుమార్, మణుగూరు ఎంఈవో స్వర్ణజ్యోతి, ప్రధానోపాధ్యాయురాలు నాగశ్రీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్య విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరు పార్టీ బలోపేతానికి కృషిచేయాలి



మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 09 :

ప్రతిఒక్క కార్యకర్త గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతానికి కృషిచేయాలని సీపీఐ రాష్ట్రకార్యవర్గ సభ్యులు బి.అయోధ్యాచారి అన్నారు. ఆయన గురువారం మణుగూరు సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన మణుగూరు పట్టణ, మండల కార్యవర్గ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పార్టీ ఆవిర్భవించి 100సంవత్సరాలు అయినందున నిర్వహించిన వందేళ్ల ఉత్సవాలను విజయవంతం చేసిన ప్రతిఒక్కరికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. పినపాక నియోజకవర్గంలోని అన్నిగ్రామాల్లో పార్టీని బలోపేతం చేయాలని అన్నారు. కొంతమంది కేవలం ఏపార్టీ అధికారంలో ఉంటే వారికి తొత్తులుగా పనిచేస్తున్నారని, ఇది సరైన విధానంకాదన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కృషిచేయాలని పార్టీ కార్యర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నియోజకవర్గ కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి, మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, ఎస్కె.సర్వర్, వై.రాంగోపాల్, అనంతనేని సురేష్, వెంకటేశ్వర్‌రావు, పద్మనాభరాజు, శ్రీనివాస్, మనోహరాచారి, యదారి రమేష్, కామిశెట్టి రామారావు, భిక్షం, రాములు, రాజబాబు, ప్రసాద్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## గోల్డ్‌మెడల్స్ సాధించిన గురుకుల విద్యార్థులు



కాటారం, జనవరి 9, ప్రభాతవార్త

సిఎం కప్‌లో కాటారం ట్రైబల్ వేల్ఫేర్ గురుకులం విద్యార్థులు గోల్డ్‌మెడల్స్ సాధించినట్లు తెలిపారు. గత నెలలో నిర్వహించిన జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఖోఖో కబడ్డీ వాలీబాల్ హ్యాండ్‌బాల్ క్రీడలలో అత్యంత ప్రతిభ కనబరిచి ఉమ్మడి వరంగల్ జిల్లాకు ప్రాతినిధ్యం వహించి అత్యం ప్రతిభ కనబరిచి వాలీబాల్, హ్యాండ్‌బాల్ క్రీడలలో మొదటి స్థానంలో గోల్డ్‌మెడల్ సాధించి రూ.లక్ష గెలుపొందినట్లు తెలిపారు. అందులో కాటారం ట్రైబల్ గురుకులం క్రీడాకారులు ఉండడం చాలా సంతోషకరమైన విషయమని కళాశాల ప్రిన్సిపాల్ బి.లాలు, వైస్ ప్రిన్సిపాల్ హెచ్.రాజేందర్, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ మాధవి తెలిపారు. ఇట్టి ఎంపిక పట్ల కళాశాల పిడి మహేందర్, పిఈటి శ్రీనివాస్, కోచ్ వెంకటేష్, కళాశాల ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్య

### - గ్రేస్ సర్వీస్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు జాకబ్



మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 09 :

పినపాక ఏజెన్సీలోని మారుమూల గ్రామాల పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందజేస్తున్నామని, నిరుపేద కుటుంబాలకు అనేక సేవాకార్యక్రమాలు చేస్తూ వారిని అన్నిరకాలుగా ప్రోత్సహిస్తున్నామని గ్రేస్ సర్వేస్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు జాకబ్ అన్నారు. ఆయన గురువారం మణుగూరు మండలం వాగుమల్లారం గ్రామం గ్రేస్ విద్యాసంస్థల్లో 630మంది విద్యార్థులకు రగ్గలు, హైజెనిక్ కిట్లు, దుస్తులు పంపిణీ చేసి మాట్లాడారు. మారుమూల ప్రాంతంలో 32 సంవత్సరాలుగా నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ఉత్తమ విద్య అందజేస్తూ ఉన్నతస్థానంలో ఉండటానికి కృషిచేస్తున్నామన్నారు. పేద విద్యార్థులు, అనాథలకు నాణ్యమైన విద్య అందించడం కోసం ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అన్నిరకాల వసతులు విద్యార్థులకు కల్పిస్తున్నామని, వాటిని సద్వినియోగం చేసుకొని మంచి భవిష్యత్తును అందిపుచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేస్ సర్వీస్ సొసైటీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంఎల్ ప్రసాద్, మణుగూరు ఇన్‌చార్జి కె.పుల్లయ్య, వెంకటేశ్వరరాజు, జెట్టి సామ్యేల్, ఐటీఐ ఇన్‌చార్జి కె.హరీష్, ప్రిన్సిపాల్ సుదర్శన్‌రావు, మల్లేశ్వరరావు, రమేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇన్‌స్పైర్ పోటీల్లో జాతీయస్థాయికి ఎంపికైన ఎక్సలెంట్



మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 09 :

ఈ నెల 7, 8, 9 తేదీలలో మహబూబ్‌నగర్‌లోని పోలేపల్లి ఎస్ఈజెడ్ జడ్చర్ల, ఎస్వీకేఎం నిమ్స్ స్కూల్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఇన్‌స్పైర్ పోటీల్లో మణుగూరు ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ నమూనా జాతీయస్థాయికి ఎంపికైంది. ఈ పోటీలను నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ నేషనల్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ట్రైనింగ్ అండ్ డిపార్ట్‌మెంట్ ఆఫన సైన్స్ అండ్ టెక్నాలజీ వారు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి, కలెక్టర్ విజయేందరబోయి, భద్రాద్రి కొత్తగూడెం డీఈఓ చలపతిరాజు, సంపత్‌కుమార్, ఎక్సలెంట్ విద్యాసంస్థల కరస్పాండెంట్ ఎండీ ఖాదర్, ఛైర్మన్ యూసఫ్‌షరీఫ్, డైరెక్టర్ యాకూబ్‌షరీఫ్, వెంకట్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## యగ్గడిగూడెంలో హెల్త్‌క్యాంప్



మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 09 :

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా సింగరేణి సేవాసమితి, వైద్యవిభాగం సంయుక్త ఆధ్వర్యంలో గురువారం మండలంలోని యగ్గడిగూడెం గ్రామంలో హెల్త్‌క్యాంప్ నిర్వహించారు. ఈ హెల్త్‌క్యాంప్‌లో డాక్టర్ సులోచన గ్రామస్తులకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది అనంతలక్ష్మి, శ్రీరామ్, విజయ్, సరిత, కృష్ణార్జున్, సంపత్, సందీప్, ఎండీ యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.




## మామిళ్ళవారిగూడెం ఆలయంలో హుండీ చోరీ



అశ్వారావుపేట రూరల్, జనవరి 9 ప్రభాతవార్త:

మండల పరిధిలోని మామిళ్ళవారిగూడెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీమల్లేశ్వరస్వామి దేవాలయంలో గుర్తుతెలియని వ్యక్తులు హుండీని ఎత్తుకెళ్ళారు. గురువారం ఆలయగేటు తాళం పగలగొట్టి ఉండగా గమనించిన స్థానికులు ఆలయంలో హుండీ ఎత్తుకెళ్ళినట్లు గుర్తించారు. బుధవారం రాత్రి దొంగలు ఆలయ గేటు తాళం పగలగొట్టి లోపలకు ప్రవేశించి హుండీని తీసుకొని వెళ్ళారు. గ్రామ సమీపంలో హుండీని ఉంచి అందులో గల దాదాపు రూ.40వేల నగదును ఎత్తుకెళ్ళారు. పోలీస్‌లు సంఘటనా స్థలానికి చేరుకొని చోరీ జరిగిన తీరును పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## చిలకలగండి హుండీ ఆదాయం లెక్కింపు



అశ్వారావుపేట రూరల్, జనవరి 9 ప్రభాతవార్త:

మండల పరిధిలోని వినాయకపురం గ్రామ సమీపంలో వేంచేసి ఉన్న శ్రీ చిలకలగండి ముత్యాలమ్మ తల్లి ఆలయ హుండీ ఆదాయాన్ని గురువారం లెక్కించడం జరిగింది. దేవాదాయ ధర్మాదాయ శాఖ కొత్తగూడెం డివిజన్ పరిశీలకులు పి బెయిల్‌సింగ్ ఆధ్వర్యంలో ది.23.09.2024 నుండి 09.01.2025 వరకూ ఆలయానికి వచ్చిన ఆదాయాన్ని లెక్కించగా రూ.1,81,558లు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ బి సూర్య ప్రకాష్, దేవాలయ ఛైర్మన్ ఎన్ శ్రీనివాసరావు, కమిటి సభ్యులు ఇళ్ళ నాగేంద్ర, నిర్మల, గ్రామ పెద్దలు అర్చక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 09 :

భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్(బీటీపీఎస్) ఉద్యోగుల సంఘం 1104 యూనియన్ 2025 డైరీ, క్యాలెండర్‌ను గురువారం సీఈ బిచ్చన్న, రీజనల్ యూనియన్ అధ్యక్షులు బి.హేమ్లానాయక్‌లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట్రావు, శ్రీనివాసరావు, సంగయ్య, వెంకయ్య, నాగేంద్రబాబు, సత్యనారాయణ, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం చేయూత



కారేపల్లి జనవరి 9 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమం కోసం పలు పథకాలను అమలు చేస్తుందని స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం చేయూతనిస్తుందని వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ అన్నారు. సింగరేణి మండలం ఎంపీడీవో కార్యాలయం ముందు ఏర్పాటుచేసిన స్త్రీ శక్తి క్యాంటీన్ ను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్థికంగా ప్రతి కుటుంబం బలోపేతం అయ్యే క్రమంలో డ్వాక్రా సంఘాలకు వివిధ బ్యాంకుల ద్వారా స్వయం ఉపాధి అవకాశాల కోసం రుణ సౌకర్యం కల్పిస్తుంది అన్నారు. దీనిలో భాగంగానే డ్వాక్రా సంఘాలు ఆర్థికంగా బలోపేతమయినందుకు ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తుందన్నారు వివిధ యూనిట్ల ఏర్పాటు కోసం. బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లిస్తూ మరింత రుణ సదుపాయం లభిస్తుందన్నారు. మహిళలనుకోటీశ్వరులను చేయాలి అనే ఉద్దేశంతో, రాష్ట్రవ్యాప్తంగాఅన్ని ప్రభుత్వంకార్యాలయాలవద్ద మహిళా టీ స్టాల్ ను ఐకేపీ ద్వారామంజూరి చేసివారిని ఆర్థికంగాఅభివృద్ధి చేయాలి అనే సంకల్పన్నీఇందిరమ్మ ప్రభుత్వంకట్టుబడిఉందని తెలిపారు. జనవరి 26వ తేదీన ప్రజా పాలనలో మరో అంకం ప్రారంభం కాబోతుందన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా తో పాటు అనేక పథకాలు ప్రారంభం కాబోతున్నాయన్నారు. నిరంతరం అభివృద్ధి కోసం శ్రమిస్తున్నానని ప్రజలందరూ ఆదరించాలని కోరారు. గత ప్రభుత్వం అన్ని వర్గాలను దోచుకుంటే, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. మహిళలకు రాష్ట్రంలో పెద్దపీట వేసామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం పనులు చేయించి బిల్లులు ఇవ్వకుండా, గుత్తేదారుల చావులకు కారణమైందన్నారు. టిఆర్ఎస్ ఇచ్చిన విడతల రుణమాఫీ వడ్డీకే సరిపోలేదని ఎద్దేవా చేశారు. రెండు లక్షల పైన రుణాలు ఉన్న రైతులను సైతం ప్రభుత్వం తప్పనిసరిగా ఆదుకుంటుందని తెలిపారు. అప్పుల కుప్పగా రాష్ట్రాన్ని అప్పజెప్పారని అయినా ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్క పథకాన్ని అతి తక్కువ సమయంలోనే ప్రజలకు దరిచేరుస్తుంది అన్నారు. రైతులకు ఒకేసారి రుణమాఫీ చేసిన ఘనత నాటికి, నేటికి ఎప్పటికీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమం లో మండలఅధికారులు ఎంపీడీఓ సురేందర్, డిప్యూటీ తహశీల్దార్ రీ.లక్ష్మి ఎం ఈవో రాజేంద్ర ప్రసాద్, ఐకెపి ఏపిఎం సీసీలు కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షులుతలారి చంద్రప్రకాష్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు మాజీ ఎంపీపీ బానోత్ దేవులా, నాయక్ మాజీ ఎంపీటీసీలు బానోత్ రాంచందర్ ఆలోత్ ఈశ్వరిబాయి, పెద్దబోయినఉమశంకర్, మాజీసర్పంచ్ అదే ల్ల్ల స్రవంతి, దారావత్ భద్రునాయక్, అజ్మీరానరేష్, సొసైటీ డైరెక్టర్ బానోత్ హిరలాల్, అడ్డగోడా ఐలయ్య, మాజీ ఎంపీపీ బానోత్ పద్మావతి కోఆప్షన్ సభ్యులుహనీఫ్, జిల్లానాయకులు బానోతు రామ్మూర్తి నాయక్ , మేదరి వీర ప్రతాప్ టోనీ యువజన నాయకులుదారావత్ వినోద్, గుగులోత్ హర్షనాయక్, కిసాన్ సెల్ నాయకులు కడియాల సుధాకర్, తీదిసెల్ బొల్లరమేష్, లీగి సెల్ ([illegible] గోపాల్, బోడ సెల్ టారాం, గోవిందు నరసింహారావు, మైనారిటీసెల్ నాయకులు షేరు, షఫీ, షబ్బీర్, గౌస్, నాయకులు హాట్కార్ రాంబాబు, రాహుల్ తదితరులు, పాల్గొన్నారు




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## ప్రభు ఏసు బోధనలు భవిష్యత్తు కుమార్గదర్శకాలు

కారేపల్లి జనవరి 9 ప్రభాతవార్త

ప్రభు యేసు బోధనలు భావితరాల ప్రజల భవిష్యత్తుకు దర్శకాలుగా నిలుస్తున్నాయని పాస్టర్ బి బాబురావు పాస్టర్ ఫెలోషిప్ వ్యవస్థాపకులు టి మధుసూదన్ రావు లు అన్నారు సింగరేణి హోలీ ప్రేయర్ చర్చ్ జోగుడెం లో జాన్సన్ ఆధ్వర్యములో సింగరేణి పాస్టర్స్ ఫెలోషిప్ సమావేశం గురువారం నిర్వహించారు ఈ సమావేశంలో వారు మాట్లాడుతూఈ నూతన సంవత్సరములో ప్రజలు సంతోషముతో , శాంతి సమాధానం కలిగి ప్రేమ ఐక్యత లో వర్థిల్లాలి అని ప్రార్థనలు చేశారు . ప్రేమ కరుణ దయ దాతృత్వంతో ముందుకు పయనించాలన్నారు. చెడు మార్గాన్ని విస్మరించి సన్మార్గంలో నడవాలని క్రీస్తు బోధనలు తెలుపుతున్నాయన అన్నారుఈ కార్యక్రమంలో అధ్యక్షులు బి.ప్రేమ్ సాగర్ , కార్యదర్శి శీ.విలియం కేరి, జాన్ ప్రకాష్, బాలకృష్ణ, త్యాగరాజు, జయరాజు, మోసెస్, డేవిడ్ రాజు, జాషువా , బి.ప్రసాద్ , లాజరస్, ఉదయ్ కిరణ్, సుదర్శన్, ఆనంద్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ సంక్షేమానికి నిధులు విడుదల చేయాలి



కారేపల్లి జనవరి 9 ప్రభాతవార్త

మైనారిటీల సంక్షేమానికి నిధులు విడుదల చేయాలని కోరుతూ గురువారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మైనార్టీ నాయకులు వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయకు వినతి పత్రం అందజేశారు. సింగరేణి మండలంలోని మస్జిద్ ల ప్రహరీ గోడల నిర్మాణానికి అవసరమైన నిధులను మంజూరు చేయాలని కోరారు. రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్, వక్ఫ్ బోర్డు ద్వారా నిధులు మంజూరు చేయించాలని విజ్ఞప్తి చేశారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మెదరి వీరప్రతప్(టోనీ), జిల్లా మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శులు షేక్ మజీద్ పాషా (షేరు), షేక్ షబ్బీర్, మాజీ కో ఆప్షన్ మెంబర్ ఎండీ హనీఫ్, మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ తాజుద్దీన్, షాదిఖానా ఛైర్మెన్ షేక్ షఫీ, మండల నాయకులు ఎండీ యాకుబ్ ఆలీ, షేక్ జాని, షేక్ సికిందర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యం పట్టివేత

కారేపల్లి జనవరి 9 ప్రభాతవార్త:

సింగరేణి మండలం పాత చెన్నంగలగడ్డ గ్రామంలో ఆవుల సంపత్ అనే వ్యక్తి ఇంట్లో అక్రమంగా నిలువ ఉంచిన 40 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని టాస్క్ ఫోర్స్ అధికారులు బుధవారం రాత్రి దాడి చేసి పట్టుకున్నట్టు కారేపల్లి ఎస్ ఐ ఎన్. రాజారామ్ తెలిపారు. కారేపల్లి పోలీస్ స్టేషన్లో గురువారం ఆయన మాట్లాడుతూ పక్కా సమాచారం మేరకు అక్రమ రేషన్ బియ్యాన్ని పట్టుకొని, కారేపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు తెలిపారు. రేషన్ బియ్యాన్ని ఎవరైనా పక్కదారి పట్టించాలని చూసినా, కొనుగోలు చేసి అక్రమంగా రవాణా చేయాలని చూసినా వారిపై, వారి వాహనాలపై కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ముస్తాబైన వేంకన్నస్వామి ఆలయం

చిల్బూర్, జనవరి 9 ప్రభాతవార్త :

చిల్బూర్‌లో అత్యంత వైభవంగా ఉన్న శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి సన్నిధిలో అత్యంత వైభవంగా భక్తులు వైకుంఠ దైవదర్శనం చేసుకునేందుకు ఆలయ అర్చకులు ప్రత్యేక ఏర్పాట్లను చేస్తున్నారు. శుక్రవారం ఉత్తరద్వార దర్శనం సందర్భంగా అర్చకుల ప్రత్యేకపూజల తోపాటు భక్తుల దర్శనార్థం ఆలయ అధికారులు, కమిటీ సభ్యులు ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగిస్తున్నారు.

# నేడే వైకుంఠ ఏకాదశి పర్వదినం-భక్తులకు ఉత్తర ద్వార దర్శన ప్రాప్తి





వైరా, జనవరి09,ప్రభాతవార్త:

వైరా పట్టణంలో శ్రీకోదండ రామాలయం మండలంలోని గొల్లపూడి శ్రీపులికొండ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో వైరాలోని శ్రీహరిహరసుత అయ్యప్ప క్షేత్రంలో అభయాంజనేయస్వామి వెంకటేశ్వరస్వామి పాటుగా మండలంలోని అన్ని కోదండ రామాలయం దేవాలయాల్లో నేడు తెల్లవారుజామున మూడు గంటల నుండి స్వామివారికి పంచామృతాలతో పంచసూక్త స్వప్న తిరుమంజనం అభిషేకం ఉదయం ఐదు గంటలకు విశేష పుణ్యప్రద వైకుంఠ ఉత్తర ద్వార దర్శనం శ్రీవైకుంఠనాధుని శ్రీలక్ష్మినారాయణ స్వామి పవళించిన రీతిగా శేష పాన్పుపై గరుడ వాహన కొలువు ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకొని మోక్ష ప్రాప్తి, రామాలయాల్లో తీర్థప్రసాదం స్వీకరిసానతరు. విశిష్టత ఏమిటంటే ముక్కోటి ఏకాదశి వైష్ణవులు మోక్షాద్ ఏకాదశి అని పిలవబడే ఈ పవిత్రమైన రోజున విష్ణు భక్తులైన వైష్ణవులు విష్ణు యొక్క దివ్య నివాసమైన వైకుంఠునికి ప్రవేశం ద్వారా విస్తృతంగా తెరిచి ఉంటుందని నమ్ముతారు. ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకొని ప్రపంచవ్యాప్తంగా అన్ని విష్ణు దేవాలయాల్లో ఆచారాలు, వేడుకలు నిశితంగా నిర్వహించబడతాయి. వీటిలో వేదాలు నాళాఈర దివ్య ప్రబంధం, శ్రీవైకుంఠ గమ్ద్వ పవిత్ర గ్రంధాల నుండి ప్రత్యేక ప్రార్థనలు ఉన్నాయి. ధనుర్మాసం మొత్తం ఉపవాసం ఉంటారు. శ్రీవైష్ణవి సాంప్రదాయాలకు అనుగుణంగా నిగ్రహాన్ని పాటిస్తారు. ఆహార పరిమితులను పాటిస్తారు. విష్ణు పురాణం ప్రకారం ఏకాదశి రోజున ఉపవాసం పాటించడం అనేది హిందూ క్యాలెండర్ సంవత్సరంలో మిగిలిన 23 ఏకాదశి ఉపవాసం ఉండటంతో సమానం అయితే వైష్ణవ సాంప్రదాయంలో ప్రతి ఏకాదశి నాడు శుక్లపక్షం, కృష్ణపక్షం రెండింటిలోను ఉపవాసం తప్పనిసరి అని భక్తులు నమ్ముతారు. ఏకాదశి ఉపవాసం చేయడం ఇతర మతపరమైన ఆచారాల కంటే పవిత్రమైందిగా పరిగమణించబడతాయి. ఈ పవిత్రమైన రోజున పక్షంలో పక్షం రోజులు 11వ రోజు పూర్తి ఉపవాసం పాటించాలి. మరుసటి రోజు ద్వాదశి 12వ రోజు భోజనం పోషకమైంది. వైకుంఠ ఏకాదశి వైకుంఠంలో 11వ రోజున కూడా పిలుస్తారు. ఇది హిందూ సాంప్రదాయాల్లో అపారమైన ప్రాముఖ్యతను కలిగి ఉంది. ఈ సందర్భాన్ని వైష్ణవులు విశిష్టమైన ఏకాదశిగా జరుపుకుంటారు. ఇది మోక్షాద ఏకాదశి లేదా పుత్రాది ఏకాదశితో సమానంగా ఉంటుంది. వైకుంఠ ఏకాదశి యొక్క ఆచారం ధనము సౌరా మాసం యొక్క వృత్తి చెందుతున్న చంద్రపక్షంలో సకాలంలో జరుపుకుంటారు.

# జగ్జత్‌సింగ్ దలైవాల్‌కు మద్దతుగా జిల్లావ్యాప్తంగా సంఘీభావం ప్రదర్శనలు

## తెలంగాణ రైతు సంఘం

## జిల్లాకార్యదర్శి బొంతు రాంబాబు



వైరా, జనవరి09,ప్రభాతవార్త:

రైతు పండించిన పంటలకు చట్టబద్ధమైన గిట్టుబాటు ధరలు డిమాండ్ చేసూనత పంజాబ్, హర్యానా సరిహద్దులో ఖనేరిలో 46 రోజుల నుంచి నిరవధిక నిరహార దీక్ష చేస్తున్న రైతు నేత జగ్జత్‌సింగ్ దలైవాల్‌కు మద్దతుగా జిల్లావ్యాప్తంగా గురు, శుక్ర వారాల్లో సంఘీభావంగా రైతులు ప్రదర్శన, దీక్షలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు పిలుపునిచ్చారు. గురువారం వైరా మున్సిపాలిటీ పరిధిలో గండగలపాడులో రైతునేత జగ్జత్‌సింగ్ దలైవాల్ ప్రాణాలు కాపాడాలని తెలంగాణ రైతు ంఘం ఆధ్వర్యంలో రైతులు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం మూలంగా వ్యవసాయం చేస్తున్న రైతులు సంక్షోభంలో ఉన్నారని అన్నారు. గతఢిల్లీ రైతు ఉద్యమం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ స్వయంగా నల్ల చట్టాలను రద్దు చేసి చట్టబద్ధమైన గిట్టుబాటు ధరలు కల్పిస్తామని హామీ ఇచ్చి నేటికి అమలు చేయలేదన్నారు. మరోవైపు నూతన వ్యవసాయ మారర్కెట్ విధాన పత్రం అమలు చేయాలని ప్రయత్నం చేయడం వలన రైతులు ఆందోళన చెందుతున్నారు అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతు నేత జగ్జత్‌సింగ్ దలైవాల్ ప్రాణాలు కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్యా వీరభద్రం, తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు, కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, గ్రామ కార్యదర్శి కామినేని రవి, పల్లెబోయిన కృష్ణ, మచ్చా మణి, మల్లెంపాటి వీరభద్రం, కొంగర సుధాకర్, పల్లెబోయిన వెంకటేశ్వరరావు, కిన్నెర మోతి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి ఐదు లక్షలు ఫిక్స్



సత్తుపల్లి జనవరి9 ప్రభాతవా ర్త

చైతన్య మహిళా మండలి అధ్యక్షురాలు, మాజీ ఎంపీపీ స్వర్గీయ మట్ట ఆరోగ్యమ్మ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని పాత సెంటర్లోని జిల్లా పరిషత్ హై స్కూల్, యుపిఎస్ పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు గురువారం ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ కుమారులు చేతులు మీదుగా



నోట్ పుస్తకాలను అందజేయడం జరిగింది. అదే విధంగా ఈ సందర్భంగా మాతృమూర్తి స్వర్గీయ డాక్టర్ మట్ట ఆరోగ్యమ్మ జ్ఞాపకార్థం భవిష్యత్తులో విద్యార్థిని విద్యార్థులకు ఉపయోగపడే విధంగా పాఠశాల పేరు మీద ఐదు లక్షల రూపాయలను డిపాజిట్ చేయనున్నట్లు ఈ సందర్భంగా డాక్టర్ మట్ట దయానంద విజయ కుమార్ పాఠశాల ఉపాధ్యాయుల బృందానికి హామీ ఇచ్చారు. ఫిక్స్ డిపాజిట్ చేసే ఐదు లక్షల రూపాయలు మీద వచ్చే డబ్బులు విద్యార్థిని విద్యార్థులకు ఉపయోగపడేలాగా చూడాలని ఉపాధ్యాయులు న్ను డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్యకాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు దొడ్డ శ్రీనివాసరావు పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు ఫయాజ్ అలీ కమల్ పాషా మొరిశెట్టి సాంబశివరావు నాతో పాటు పాఠశాల హెడ్ మాస్టర్ శైల కుమారి పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు హాజరైన వారిలో ఉన్నారు.

## కృష్ణమూర్తి మంచి మిత్రుడు - వ్యవసాయశాఖా మంత్రి తుమ్మల



తల్లాడ, జనవరి 09, ప్రభాతవార్త

తన మిత్రుడు దివంగత జక్కంపూడి కృష్ణమూర్తి వల్లే తల్లాడ మండలం గతంలో తన నియోజకవర్గం కాకపోయినా సత్తుపల్లితో సమానంగా అభివృద్ధి చేశానని రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. బిల్లుపాడులో జక్కంపూడి విగ్రహ శంకుస్థాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్‌తో హాజరు కాగా జక్కంపూడి తనయుడు కిషోర్ ఆధ్వర్యంలో తుమ్మలకు, ఎమ్మెల్యే రాగమయికి



బిల్లుపాడు క్రాస్ రోడ్ నుండి పూలు చల్లుకుంటూ భారీ ర్యాలీతో స్వాగతం పలికారు. జక్కంపూడిఅమర్‌హై.. తుమ్మ ల నాయకత్వం వర్ధిల్లాలి.. అం టూ పెద్ద ఎత్తున నినాదాలు చేసుకుం టూ విగ్రహ శంకుస్థాపన ప్రదేశానికి తుమ్మల, రాగమయి చేరుకోగానే తుమ్మల ముఖావంగా కనిపించారు. కిషోర్, జక్కంపూడి సోదరుడు శేఖర్ తుమ్మలతో ఫొటోలు దిగగా, మహిళలు కూడా ఫొటోలు దిగేందుకు పోటీపడ్డారు. అభివృద్ధి విషయంలో జక్కంపూడి వెంటాడి రహదారులు, డ్రైన్లకు నిధులు మంజూరు చేయించేవాడని గుర్తు చేశారు. కల్లూరు సమితి ఉండగా తాను బుల్లెట్‌పై జక్కంపూడి, నలజాల లాలయ్య, పోట్రు దర్గ య్య, నరసింహారెడ్డి, కొమ్మినేని రామయ్య వద్దకు వెళ్ళి వెళ్ళేవాడినని, వారి జేబులో కాంగ్రెస్ జెండా ఉండేదని, తన విషయానికొస్తే మద్దతిచ్చి తల్లాడలో మాత్రం కాంగ్రెస్‌లో ఉండేవారని గుర్తు చేశారు. తల్లాడ మండల నాయకులకు ఎక్కువ శాతం కష్ట పడే స్వభావం ఉంటుందని గుర్తు చేస్తూ మండల నాయకులను పనుల విషయంలో తనతో తిట్లు ఉన్నవారే ఉన్నా రని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గుత్తా వెంకటేశ్వరరావు, మారెళ్ళ లక్ష్మణరావు, దుందేటి వీరారెడ్డి, అనుమోలు బుద్ధిసాగర్, కొమ్మినేని ప్రభాకరరావు, విద్యాసాగర్ సామినేని రామఅప్పారావు పాల్గొన్నారు.

## డి ఏవి స్కూల్లో సంక్రాంతి ముగ్గులు సంబరాలు



సత్తుపల్లి జనవరి 9 ప్రభాత వా ర్త

హిందువుల అతి సాంప్రదాయ పండుగలలో ముఖ్యమైనది సంక్రాంతి ఈ పండుగ వరుసగా మూడు రోజులు పాటు ఇళ్లల్లో అత్యంత వైభవంగా జరుపుకుంటున్నాం. ఈ సంక్రాంతి పండగ సంబరాలు ముందస్తుగా మండల పరిధిలోని బి గంగారం సాయిస్ఫూర్తి డిఏవి స్కూల్లో పాఠశాల హెడ్మాస్టర్ తణుకు శేష సాయి శ్రీ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణ లో గురువారం విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులతో వివిధ రకాల రంగురంగుల ముగ్గులు వేసి సంబరాలు జరుపుకున్నారు.

## నూతన అంగన్‌వాడీ భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే రాగమయి





కల్లూరు, జనవరి 09, ప్రభాతవార్త

మండల పరిధిలోని పుల్లయ్య బంజర గ్రామంలో నిర్మించిన నూతన అంగన్‌వాడీ భవనాన్ని గురువారం సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రారంభించారు. అనంతరం గ్రామంలో పుల్లయ్య బంజర్, కప్పలబంధం, పై లోకారం, కింద లోకారం, రాళ్ళ బంజర్, బత్తులపల్లి గ్రామాల లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే రాగమయి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సీనియర్ నాయకులు పసుమర్తి చందర్‌రావు, పెద్దపల్లి నరసింహారావు, కిష్టశెట్టి ఏడుకొండలు, బందుల రాధాకృష్ణమూర్తి, బుర్రి వీరయ్య, రంగు లక్ష్మణరావు, బోబోలు కృష్ణయ్య, పెద్దబోయిన నరసింహారావు, కల్లూరు మండలం, కల్లూరు పట్టణ, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతు సోదరులు, మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## వార్త కేలండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే రాగమయి



కల్లూరు, జనవరి 09, ప్రభాతవార్త

వార్త దినపత్రిక కేలండర్‌ను డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గురువారం మండల పరిధిలోని పుల్లయ్య బంజర గ్రామపంచాయితీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిలా విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టుల కృషి ఎంతో అభినందనీయం అని కల్లూరు వార్త విలేకరి కాకిత రామారావును ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పులి సాంబశివుడు, ఎంపిడిఓ, ఎస్సై హరిత, ఎఎంసి చైర్మన్ నీరజా ప్రభాకర్, పెద్దబోయిన నరసింహారావు, కిష్టంశెట్టి ఏడుకొండలు, బందెల రాధాకృష్ణమూర్తి, రంగు లక్ష్మణరావు, బోబోలు కృష్ణయ్య, బుర్రి వీరయ్య, కాకిత శ్రీనివాస్, మాడిశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## దేవాలయ నిర్మాణానికి పలువురు దాతలు రూ 31 వేలు విరాళం



సత్తుపల్లి జనవరి 9 ప్రభాత వా ర్త

సత్తుపల్లి మున్సిపాలిటీలోని ద్వారకాపురి 7వ వీధిలో నూతనంగా నిర్మిస్తున్నటువంటి శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి పలువురు దాతలు ముందుకు వచ్చి రూ 31,580 రూపాయలు గురువారం ఆలయ కమిటీకి అందజేయడం జరిగింది. ముందుకొచ్చి విరాళం ఇచ్చిన దాతలు పట్టణానికి చెందిన దార ఏకదశమూర్తి సతీమణి నాగలక్ష్మి లు భవ్య భువనగిరి మణిదీపు అంబికా ధర్మాజీ గూడెం చెందిన వారు రూ పదివేల 232 రూపాయలు బచ్చు శ్రీనివాసరావు భార్య మీనా కుమారి రూ 11,116 లు ఖమ్మంపాటి రేణు ప్రసాదు భార్య లత రూ 5,116 లు దొడ్డకుల గోపాలరావు భార్య స్వాతి రూ5,116 లు కుటుంబ సభ్యులు కలిసి పైన తెలిపిన డబ్బులను దేవాలయ నిర్మాణానికి అందజేయడం జరిగింది. ఆలయ నిర్మాణానికి ముందుకు వచ్చి విరాళాలు ఇచ్చిన దాతలను వెంకటేశ్వర స్వామి చల్లగా చూడాలని దేవాలయ విగ్రహ ప్రతిష్ట ట్రస్ట్ అధ్యక్షులు వందనపు సత్యనారాయణ దేవాలయ నిర్మాణ పర్యవేక్షకులు ద్రోణం రాజు మల్లికార్జున శర్మ ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటేశ్వరావు రాగాల చంద్రారెడ్డి చైర్మన్ సోమిశెట్టి శ్రీధర్ లు దాతలకు కృతజ్ఞతలు తెలిపి స్వామి వారి శేష వస్త్రాలతో పై కమిటీ బాధ్యులు వారిని సత్కరించడం జరిగింది.

## పేకాట,కోడిపందాలు, నిర్వహిస్తే కఠిన చర్యలు నిందితులకు కౌన్సిలింగ్ ఇచ్చిన సీఐ కిరణ్



సత్తుపల్లి జనవరి 9 ప్రభాతవార్త

ప్రభుత్వం నిషేధించినటువంటి కోడిపందాలు నిర్వహించిన పేకాట ఆడిన వాటికి ప్రోత్సహించిన వారు గాని ఉంటే కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సత్తుపల్లి సిఐ టి కిరణ్ హెచ్చరించారు. సత్తుపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన వారు గత మూడేళ్ల క్రితం నిందితులుగా ఉన్న కోడిపందాలు, పేకాట, కోడి కత్తులు తయారు చేసే అటువంటి వారిపై గురువారం పోలీస్ స్టేషన్ ఆవరణలో సిఐటి కిరణ్ కౌన్సిలింగ్ ఇవ్వటం జరిగింది. పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు గ్రామాలకు చెందిన 64 మందిని గతంలో కోడిపందాలలో, పేకాట లలో, కోడికత్తులు తయారుచేసి నిందితులుగా ఉన్న వాళ్లపై రానున్న సంక్రాంతి పండుగ సందర్భంగా కోడిపందాలు పేకాట నిర్వహించిన కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీఐ వారిని హెచ్చరించారు. మళ్లీ భవిష్యత్తులో వారు పాల్గొనకుండా మండల మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచి లక్ష రూపాయల కు బైండ్ వర్ చేయనైనది. మండల పరిధిలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఎటు వంటి ఆర్గనైజ్‌గా కోడిపందాలు కానీ పేకాటకాని నిర్వహించకూడదని ఒకవేళ నిర్వహించినచో వారిపై చట్టపరంగా తగు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు పేకాట మరి కోడిపందాల గురించి సమాచారాన్ని వెంటనే పోలీసులకు డయల్ 100 ద్వారా కానీ, లేదా సత్తుపల్లి ఇన్స్పెక్టర్ గారి ఫోన్ నెంబర్ 87126 59167 కి గాని కాల్ చేసి సమాచారం ఇవ్వవలసిందిగా కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని సీఐ కిరణ్ చెప్పారు.

## పామాయిల్ సాగుపై రైతులకు అవగాహన



**కూసుమంచి, జనవరి 9 (ప్రభాతవార్త) :**
పామాయిల్ సాగు చేసి అధికలాభాలు పొందవచ్చని మండల వ్యవసాయాధికారిణి వాణి అన్నారు. గురువారం మండలంలోని కిష్టాపురంలో రైతులకు ఆమె పామాయిల్ సాగుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం సాగుచేస్తున్న పంటల్లో పామాయిల్ సాగు ప్రాధాన్యత సంతరించుకుందని కావున రైతులందరూ పామాయిల్ సాగుచేసేందుకు మొగ్గు చూపాలని కోరారు. నీటి వసతి బాగా ఉన్న ప్రాంతాలలో ఈ పంటను సాగుచేయాలని, ఒక ఎకరం వరిసాగు చేయడానికి సరిపడా నీటితో మూడు ఎకరాల పామాయిల్ పంటను సాగు చేయవచ్చని తెలిపారు. పామాయిల్ పంట వేసిన నాలుగో సంవత్సరంనుంచి 20నుంచి 25 సంవత్సరాల వరకు దిగుబడి వస్తుందని తెలిపారు. మొక్కలు, డ్రిప్పు సామగ్రి అందుబాటులో ఉన్నాయని వాటికి సబ్సిడీ సదుపాయం ఉందని తెలిపారు. వరి,పత్తి మిర్చి వంటి పంటలలో ఎదురవుతున్న కూలీల సమస్యను కూడా అధిగమించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవో ప్రియాంక, రైతులు పాల్గొన్నారు.


## పోలీస్ తనిఖీలలో గంజాయి స్వాధీనం.. ఇద్దరి అరెస్ట్..మరో ఇద్దరు పరార్

**కూసుమంచి, జనవరి 9 (ప్రభాతవార్త) :**
మండలంలోని నాయకన్‌గూడెం అండర్‌పాస్ వద్ద పోలీసులు తనిఖీచేస్తుండగా గంజాయితో పట్టుబడిన ఘటన చోటుచేసుకుంది. ఎస్సై నాగరాజు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. సాధారణ తనిఖీలలో భాగంగా సోదాలు చేస్తుండగా ఓ మోటార్ సైకిల్‌పై ముగ్గురు వ్యక్తులు వస్తూ, పోలీసులను చూసి పారిపోతుండగా సిబ్బంది వెంబడించి పట్టుకున్నట్లు తెలిపారు. వారిలో ఒకరు పారిపోయినట్లు తెలిపారు. పట్టుబడిన వారిలో నాయకన్‌గూడెం గ్రామానికి చెందిన కందుల అనీల్‌కుమార్ ప్రైవేటు ఉద్యోగి, షేక్ ఈసోబు ప్రైవేటు ఎలక్ట్రీషియన్‌ను తనిఖీచేయగా వారివద్ద సుమారు 100గ్రాముల గంజాయి లభ్యమైందని తెలిపారు. దీంతో వారితో పాటు మోటార్ సైకిల్, రెండు మొబైల్ ఫోన్స్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వారిద్దరినీ విచారించగా సూర్యాపేట జిల్లా, మోతే మండలం అన్నారుగూడెం గ్రామనివాసులు చిలకబత్తిని వెంకటేష్, మండవ సాయిలతో కలిసి తాము గంజాయి వ్యాపారం చేస్తున్నామని ఒప్పుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ ఇద్దరినీ రిమాండ్ చేసినట్లు ఆయన తెలిపారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు తెలిపారు.

## నేడు మండలకేంద్రంలో రైతుదీక్ష

**కూసుమంచి, జనవరి 9 (ప్రభాతవార్త) :**
నేడు మండలకేంద్రంలో తెలంగాణరైతు సంఘం ఆధ్వర్యంలో రైతుదీక్ష చేపడుతున్నట్లు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు బిక్కసాని గంగాధర్, తోటకూరి రాజశేఖర్ తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ శుక్రవారం మండలకేంద్రంలో నిర్వహించతలపెట్టిన దీక్ష విజయవంతం చేయాలని కోరారు. వ్యవసాయ పంటలకు చట్టబద్ధమైన గిట్టుబాటు ధరలు కల్పించాలని డిమాండ్ చేస్తూ పంజాబ్, హర్యానా సరిహద్దులోని ఖనేరిలో 45రోజుల నుంచి నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న రైతునేత జగ్జత్‌సింగ్ దాల్లేవాల్ ప్రాణాలను కాపాడాలని కోరుతు ఈ దీక్ష చేపడుతున్నట్లు తెలిపారు. కావున ఈ దీక్షను విజయవంతం చేయాలని కోరారు.

## కాంగ్రెస్‌లో చేరికలు



**పెనుబల్లి, జనవరి 09, ప్రభాతవార్త**
మండల పరిధిలోని వియం. బంజర్ గ్రామం నందు బీఆర్ఎస్ పార్టీ నుండి పలువురు జిల్లా కాంగ్రెస్ నాయకులు సోమరాజు సీతారామారావు, కీసర శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో భూక్య పంతులి, భూక్య ప్రసాద్‌తో పాటు వారి అనుచరగణం మరో 30 మంది ఉన్నారు.

## ఉచిత వైద్య శిబిరం విజయవంతం



**నేలకొండపల్లి, జనవరి 9 ప్రభాతవార్త:**
జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలలో భాగంగా గురువారం పైనంపల్లి గ్రామం వద్ద గల టోల్‌గేట్ నందు నేలకొండపల్లి పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఆర్.శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో హైవే నిర్మాణ కార్మికులకు ఉచిత వైద్య శిభిరంను విజయవంతంగా నిర్వహించారు. హైవే నిర్మాణ కార్మికులకు, టోల్‌గేట్ సిబ్బందికి డాక్టర్ బి.అర్జున్‌గౌతమ్ సాధారణ వైద్య పరీక్షలు చేసారు. అలాగే, 51 మంది కార్మికులు ఆప్తాలమిస్ట్ ఎన్.వెంకటరమణ కంటి పరీక్షలు చేసి ఉచింతగా మందులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో కోదాడ ప్రాజెక్ట్ లిమిటెడ్ మేనేజర్ బి.శ్రీనివాసరెడ్డి, నేలకొండపల్లి పిహెచ్‌సి సిహెచ్‌వో పి.శాంతిరాణి, హెచ్‌ఇవో బి.వీరన్న, సూపర్‌వైజర్ స్వర్ణమాతబాయి, స్వీపర్ నాగమణి, ఆశ కార్యకర్తలు సుధారాణి, కవిత తదితరులు పాల్గొన్నారు.

## 90 మంది నిరుపేదలకు దుప్పట్లు, చీరలు పంపిణీ



**నేలకొండపల్లి, జనవరి 9 ప్రభాతవార్త:**
ఖమ్మంకు చెందిన వైఎంసిఏ (యంగ్‌మెన్ క్రిస్టియన్) ఆధ్వర్యంలో గురువారం కోనాయిగూడెం గ్రామం నందు 90 మంది నిరుపేదలకు దుప్పట్లు, చీరలను ఆసంస్ద జిల్లా అధ్యక్షుడు బిజి క్లేమెంట్, గేరా కార్తీక్ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలకు సహాయం చేయడమే తమ సంస్ద లక్ష్యమని చెప్పారు. తమ సంస్ద అనేక సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో వైఎంసిఏ అసోసియేషన్ సెక్రటరీ జిటి.సుధాకర్, జోర్డన్, పిల్లి విజయపాల్, చిలుక రాజశేఖర్, అంతోటి గురువులు, జోసెఫ్ రామారావు, యూనిట్ ఆఫ్ మాల జిల్లా అధ్యక్షులు కందుల ఉపేందర్, కార్యదర్శి అవుట మధు, కాంగ్రెస్ ఎస్సీసెల్ జిల్లా కన్వీనర్ జంగం లక్ష్మీనారాయణ, స్దానిక సంఘం కాపరి ధామస్, పెద్దమాల బిందె వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీధర్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు



**నేలకొండపల్లి, జనవరి 9 ప్రభాతవార్త:**
బిజేపి కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి జన్మదినోత్సవంను పురస్కరించుకుని గురువారం నేలకొండపల్లి నందు మండల బిజేపి పార్టీ ఆధ్వర్యంలో ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు బర్త్‌డే కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిజేపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, బిజేపి జిల్లా కార్యవర్గ సభ్యులు మన్నె కృష్ణారావు, బిజేపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు షేక్.షరీఫుద్దీన్, మండల బిజేపి మైనార్టీ మోర్చా అధ్యక్షుడు సయ్యద్ మోహినుద్దీన్, మండల బిజేపి నాయకులు కొండా హర్ష, గెల్లా సాయి, బాజా రామకృష్ణ, ఎలిగేటి నర్సింహరావు, మన్నె రాధాకృష్ణ, కందరబోయిన గోపి, మారేపల్లి వెంకటేశ్వర్లు, తంగెళ్ళ గణేష్ తదితరులు పాల్గొన్నారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## ఘనంగా కందాళ ఉపేందరరెడ్డి పుట్టినరోజు వేడుకలు



**నేలకొండపల్లి, జనవరి 9 ప్రభాతవార్త:**
పాలేరు మాజీ శాసనసభ్యుడు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కందాళ ఉపేందరరెడ్డి జన్మదినోత్సవంను పురస్కరించుకుని గురువారం నేలకొండపల్లి లోని బిఆర్ఎస్ కార్యాలయం నందు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బర్త్‌డేకేక్‌ను మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య కట్ చేసి అందరికి పంచారు. మాజీ శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు కోటి సైదారెడ్డి, సిడిసి మాజీ చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, మండల బిఆర్ఎస్ నాయకులు మరికంటి రేణుబాబు, గొలుసు రవి, ఎండి వాజిద్, కమదన ప్రవీణ్, షేక్.హుస్సేన్, లింగం యలమంద, పగిడికత్తుల రాంబాబు, కొండ కనకప్రసాదు, సాగి నగేష్, రేపాల సూరయ్య, జటంగి వెంకన్న, పాపినేని వెంకటనారాయణ, మస్తాన్, నేరెళ్ళ నర్సింహరావు, కాసాని వెంకటేష్, మాదాసు ఆదాం తదితరులు పాల్గొన్నారు.

## నేటి ముగ్గుల పోటీలను విజయవంతం చేయండి



**నేలకొండపల్లి, జనవరి 9 ప్రభాతవార్త:**
సంక్రాంతి పర్వదినోత్సవంను పురస్కరించుకుని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచనల మేరకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యక్తిగత సహాయకులు తుంబూరు దయాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేదీన ఉదయం 10గంటలకు నేలకొండపల్లిప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపం లోని వెంచర్ నందు నిర్వహించనున్న మహిళల ముగ్గుల పోటీలు విజయవంతం చేయాలని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడించారు. గురువారం నేలకొండపల్లి నందు స్దానిక విలేకరులతో ఏఎంసి చైర్మన్ వెన్నపూసల సీతారాములు మాట్లాడుతూ ఈ పోటీలలో గెలుపొందిన 10 మంది మహిళా విజేతలకు బహుమతులను అందచేయనున్నట్లు ఆయన చెప్పారు. అలాగే, పోటీలలో పాల్గొన్న మహిళలు అందరికి కూడా బహుమతులను అందచేయనునట్లు ఆయన చెప్పారు. ఈ ముగ్గుల పోటీలలో పాల్గొన దల్చిన మహిళలు అందరు తమ పేర్లను ముందుగా నేలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు నమోదు చేసుకోవాలని ఆయన చెప్పారు. ఈ ముగ్గుల పోటీలలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు లక్కం ఏడుకొండలు, కొమ్మూరి నరేష్, కొర్లకుంట నాగేశ్వరరావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గంగదేవిపాడు సొసైటీ రైతులకు

# ఏ సంక్షేమం కావాలన్నా మంజూరు చేస్తాం

**- సీతారామ ప్రాజెక్ట్ ద్వారా పది జిల్లాల భూములు సస్యశ్యామలం చేస్తాం**

**- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

*తల్లాడ, జనవరి 09, ప్రభాతవార్త*

గంగదేవిపాడు సొసైటీ పరిధిలోని రైతులకు ప్రభుత్వ పరంగా ఏ సంక్షేమ పథకం కావాలన్నా మంజూరు చేసేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందని వ్యవసాయశాఖా మంత్రి తుమ్మల





నాగేశ్వరరావు స్పష్టం చేశారు. గురువారం రూ. 55 లక్షలతో నిర్మించిన సొసైటీ భవనం గోదామ్‌ను ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్‌తో కలిసి ప్రారంభించిన అనంతరం చైర్మన్ తూము వీరభద్రరావు అధ్యక్షతన జరిగిన సభలో మాట్లాడుతూ గత పది సంవత్సరాలు తెలంగాణలో విధ్వంస పాలన కొనసాగించినా ఈ ఏడాది నుంచి వ్యవసాయ రంగానికి సంబంధించి అన్ని రకాల పనిముట్లను సబ్సిడిపై ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అలాగే రైతులు పండించిన పంటలపై కూడా ప్రభుత్వమే దాదాపు 70 లక్షల మంది రైతులకు పంటలపై ఇన్సూరెన్స్ చెల్లించాలని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిర్ణయించిందని వెల్లడించారు. ఎన్ని కష్టాలున్నా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం గోదావరి జలాల ద్వారా సీతారామ ప్రాజెక్టుకు సాగర్ జలాలు రాకపోయినా నీరు అందించడానికి రేవంత్‌రెడ్డి భద్రాచలంలో నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని, ఆ హామీ కార్యరూపం దాల్చుతుందని గుర్తు చేశారు. తన చిరకాల వాంఛ అయిన సీతారామ ప్రాజెక్టు ద్వారా జిల్లాలో పది నియోజకవర్గాల రైతుల పంట పొలాలు సస్యశ్యామలం కావడమే తన ఏకైక లక్ష్యం అని గుర్తు చేశారు. స్థానిక శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ దొరల పాలన వద్దు.... ప్రజాపాలన ముద్దు అనే నినాదంతో గత ప్రభుత్వాన్ని ఓడించడం జరిగిందని, రైతుకు మద్దతు ధర, పండిన పంటకు బోనస్ మంజూరు చేసి ఎన్నో ప్రాజెక్టులకు మోక్షం కల్పించిన ఘనత తుమ్మల నాగేశ్వరావుకే దక్కుతుందని, ఉమ్మడి రాష్ట్రానికే అభివృద్ధిలో ఆదర్శంగా నిలిచారని గుర్తు చేశారు. సొసైటీ చైర్మన్ తూము వీరభద్రరావు సొసైటీ పరిధిలోని రైతులకు కోటి రూపాయలు క్రాఫ్ ఋణాల క్రింద నిధులు మంజూరు చేయాలని కోరారు. అనంతరం తుమ్మల, ఎమ్మెల్యేలను పాలకవర్గం సన్మానించింది. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ ఎల్. రాజేంద్రగౌడ్, తహశీల్దార్ ఏ. వనజ, ఎంపిడిఓ ఎం. చంద్రమౌళి, ఏఓ ఎండి. తాజుద్దీన్, ఎస్సై బి. కొండలరావు, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, కొత్వాల వెంకటేశ్వరరావు, ఎఎంసి చైర్మన్ నీరజా చౌదరి, డిసిసిబి సీఈఓ వెంకట ఆదిత్య, కాపా సుధాకర్, దిరిశాల నరసింహారావు, గణేశుల రవి, రాయల రాము, అడపా అనిల్ చౌదరి, పాసంగులపాటి లక్ష్మీనారాయణ, కొమ్మినేని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# నైపుణ్యత గల ఉపాధ్యాయులను తయారు చేయాలి

**రాష్ట్ర వ్యవసాయ తుమ్మల నాగేశ్వర రావు**

**తొలి ఏడాది 11 వేలకు పైగా ఉపాధ్యాయుల భర్తీ**

**డైట్ అడ్మినిస్ట్రేటివ్ భవన ఆధునీకరణ, అదనపు సదుపాయాల పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**

*ఖమ్మం, జనవరి 9, ప్రభాత వార్త :*

ఖమ్మం జిల్లాలోని డైట్ కళాశాల ద్వారా నైపుణ్యత గల ఉపాధ్యాయులను తయారు చేసి సమాజానికి అందించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. గురువారం మంత్రి, ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని ఏడవ డివిజన్ టేకులపల్లిలో పర్యటించి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి డైట్ అడ్మినిస్ట్రేటివ్ భవన ఆధునీకరణ, అదనపు సదుపాయాల ఏర్పాటు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, 70 సంవత్సరాలలో అనేక కార్యక్రమాలు చేపట్టినప్పటికీ ఆశించిన స్థాయిలో విద్యను అభివృద్ధి చేయలేక పోయామని అన్నారు. సమాజంలో ఉపాధ్యాయ వృత్తి చాలా కీలకమైందని, దీనివల్ల అద్భుతమైన మార్పులు సాధ్యమవుతాయని మంత్రి తెలిపారు. జీవితంలో ఎదిగి ఒక స్థాయిలో ఉన్న ప్రతి వ్యక్తికి ఏదో ఒక దశలో ఒక ఉపాధ్యాయుడు మార్గం చూపే ఉంటారని మంత్రి అన్నారు. మనం ప్రస్తుతం మంత్రులుగా, ఉన్నతాధికారులుగా ఉండటానికి



మన గురువులు మూలమని అన్నారు. ప్రస్తుత డైట్ కళాశాలల్లో శిక్షణ పొందుతున్న విద్యార్థులు భవిష్యత్తులో గొప్ప టీచర్లుగా తయారు కావాలని మంత్రి పిలుపునిచ్చారు. నైపుణ్యత ఉన్న ఉపాధ్యాయుల కొరత ఉండటం వల్ల విద్యా ప్రాముఖ్యత, ప్రమాణాలు తగ్గుతున్నాయని అన్నారు. భవిష్యత్తులో పిల్లలకు పూర్తి పరిజ్ఞానంతో సంపూర్ణ విద్య అందించేలా డైట్ కళాశాల నుంచి ఉపాధ్యాయులు బయటకు రావాలని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరంలోనే 11 వేలకు పైగా ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేశామని, ప్రతి సంవత్సరం ఖాళీ అవుతున్న టీచర్ పోస్టులను ఎప్పటికప్పుడు భర్తి చేస్తామని అన్నారు. డైట్ కళాశాల కాంపౌండ్ గ్రీనరీ తో పరిశుభ్రంగా ఆహ్లాదకరంగా ఉండే విధంగా తయారు చేయాలని అన్నారు. డైట్ కళాశాలలో ఎటువంటి మొక్కలు నాటాలో ప్రిన్సిపాల్, సంబంధిత అధికారులు సమన్వయం చేసుకుని విద్యార్థుల సహకారంతో గ్రీనరీ పెంచాలని అన్నారు. ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు ప్రజల శ్రేయస్సు కొరకు సమన్వయంతో పని చేయాలని అన్నారు.

కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, ప్రస్తుత యువతలో ఉపాధ్యాయ వృత్తి పట్ల ఆసక్తి వ్యక్తం చేసే వారి సంఖ్య తగ్గుతుందని, ఖమ్మం డైట్ కళాశాల నుంచి అద్భుతమైన ఉపాధ్యాయులు తయారు అయ్యారని తెలిపారు. ఉపాధ్యాయ వృత్తిని ప్రోత్సహించాలంటే నాణ్యమైన ఉపాధ్యాయులను తయారు చేయాల్సిన అవసరం ఉంటుందని, ఇందులో భాగంగా డైట్ కళాశాల పరిపాలన భవన ఆధునీకరణ పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాలా మంచి పరిణామం అని అన్నారు. ఖమ్మం డైట్ కళాశాల వద్ద ఏర్పాటు చేసే సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో అనేక వసతులు ఉంటాయని, వీటిని ఉపయోగించుకోవాలని, డైట్ కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెరగాలని, ఇక్కడ మౌళిక వసతులను వీలైనంత త్వరగా అందించేందుకు చర్యలు తీసుకుంటామని, డైట్ కళాశాల నుంచి సమాజానికి నాణ్యమైన ఉపాధ్యాయులు బయటికి రావాలని, భవిష్యత్తు తరాల పిల్లలను ఉత్తమమైన పౌరులుగా తీర్చిదిద్దాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ, డైట్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. సత్యనారాయణ, డి.ఈ.ఓ. సోమశేఖరశర్మ, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ రవికుమార్, అధికారులు, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

## ఉపాధ్యాయురాలు వద్ద

# లంచం డిమాండ్

**ఏసీబీకి చిక్కిన ప్రిన్సిపల్**

**ముస్లిం మైనార్టీ గురుకులంలో ఘటన**

*ఇల్లందు, జనవరి 9, ప్రభాతవార్త:*



తోటి ఉపాధ్యాయులకు, అక్కడ పనిచేస్తున్న సిబ్బందికి అండగా నిలవాల్సిన ప్రిన్సిపల్ అవినీతి పరుని అవతారం ఎత్తాడు. సకాలంలో అందని వేతనాలకు సంబంధించిన బిల్లులు పంపాలంటే కూడా లంచం ఇవ్వాల్సిందేనని, ముక్కు పిండి మరీ వసూలు చేస్తున్నాడు. తనకు డబ్బులు ముట్టజెబితేనే బిల్లులు పంపుతానని చెప్పడంతో విసిగి వేసారి పోయిన ఓ ఉపాధ్యాయురాలు ఏకంగా ఏసీబీనే ఆశ్రయించి తగిన బుద్ధి చెప్పింది.. ఇల్లందు పట్టణంలోని 24 ఏరియా వద్ద గల ముస్లిం మైనార్టీ గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయురాలుకు సంబంధించిన ఆరు నెలల బిల్లులను ఉన్నతాధికారులకు పంపాల్సి ఉంది. నెలలు తరబడి వేతనాలు అందక ఒకపక్క తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, ఆ బిల్లులను కూడా పైకి పంపేందుకు రూ.10,000లు లంచం ఇవ్వాలని ప్రిన్సిపల్ భీమనపల్లి కృష్ణ డిమాండ్ చేశాడు. తాను అంత ఇచ్చుకోలేనని రూ.2,000లు ఇస్తానని బ్రతిమిలాడింది. అయినప్పటికీ ప్రిన్సిపల్ వినలేదు. తన వద్ద అంతకు మించి లేవని తెలిపి ప్రిన్సిపాల్ ను చివరికి ఒప్పించింది. పాఠశాలలో పనిచేయగా వచ్చిన డబ్బులు కుటుంబ పోషణకే సరిపోవడం లేదు. ఇక పెండింగ్ లో ఉన్న 6నెలల వేతనాల బిల్లులు పంపడానికి కూడా డబ్బులు అడగడంతో జీర్ణించుకోలేకపోయింది. కడుపు కాలిన ఆ ఉపాధ్యాయురాలు ఏసీబీని ఆశ్రయించి విషయాన్ని తెలియజేసింది. అన్ని వివరాలు సేకరించిన ఏసీబీ అధికారులు గురువారం పాఠశాల వద్దకు చేరుకొన్నారు. అనుకున్న ప్రకారం రూ.2,000 లను ప్రిన్సిపాల్ కి ఇచ్చేందుకు వెళ్ళింది. ఆ డబ్బులు అటెండర్ రామకృష్ణకు ఇవ్వాలని తెలిపాడు. ఆమె రామకృష్ణకి ఇవ్వడంతో అతను వెళ్లి ప్రిన్సిపాల్ కృష్ణకు అందించగానే ఏసీబీ డీఎస్పీ వై. రమేష్ ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. అనంతరం ఇద్దరినీ అదుపులోకి తీసుకొని ఖమ్మం తరలించారు. తాను పడ్డ కష్టాలను మరచి... బలహీన వర్గానికి చెందిన ప్రిన్సిపాల్ కృష్ణ చిన్ననాటి నుండి అనేక కష్టాలు పడ్డాడు. పేదరికం కల్లారా చూశాడు. కానీ ఉద్యోగం రాగానే అన్ని మర్చిపోయాడు. తన ఇంట్లో కష్టాలను దగ్గరుండి చూసిన ఆయన తోటి వారు కూడా కష్టాలను అనుభవిస్తున్నారనే విషయం మర్చిపోయాడు. డబ్బు.. డబ్బు.. అనుకున్నాడు. అందుకే ఇప్పుడు కటకటాల పాలయ్యాడు.


సబ్‌ఎడిటర్లు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు అనుభవం కలిగిన
సబ్‌ఎడిటర్లు కావలెను.

అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

వార్త

సంప్రదించ వలసిన చిరునామా

జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364